VISALAANDHRA Phone 6376 ఉదయం Regd: No; H 203;

విశాలాంధ్ర

సంపుటి 17, సంచిక 271] విజయవాడ 11—1—1968 గురువారం [6 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర" చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటు ద్వారా		పోస్టు ద్వారా
సంవత్సరానికి	రు. 44-00	....	రు 51-00
6 నెలలకు	రు. 22-00	....	రు 25-00
3 నెలలకు	రు. 11 25	....	రు. 12 75
నెలకు	రు. 3-75	....	రు. 4-25

భాషా సమస్యపై ప్రధానికి విద్యార్థుల మెమొరాండం

లాల్‌బహదూర్‌నగర్, జనవరి 9

మద్రాసునుండి వచ్చిన జాతీయ విద్యార్థి ప్రతినిధి వర్గ నాయకులు శ్రీరామమూర్తి నేడు ప్రధానిని, కాంగ్రెస్ అధ్యక్షునిని ప్రత్యేకంగా కలుసుకొని భాషా సమస్యపై ఒక మెమొరాండం సమర్పించారు

కాంగ్రెసేతర ప్రభుత్వాల ఉనికి ప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పు!

ఐక్యసంఘటనలపై విషంగ్రక్కుతూ కాంగ్రెసు నూతన అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప ప్రసంగం

అవసరమయితే కొన్ని రాజకీయపార్టీలను నిషేధించాలని అధ్యక్షపీఠంనుంచి సలహా

(హైదరాబాద్) జనవరి 10

కాంగ్రెసేతర ప్రభుత్వాల ఉనికే దేశ ప్రజాస్వామిక వ్యవస్థకు ముప్పుగా చిత్రిస్తూ కాంగ్రెస్ 71 వ మహాసభ అధ్యక్షపీఠం నుంచి నూతన అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేడు ప్రసంగించారు

శాంతిభద్రతల రక్షణకు అవసరమనుకుంటే కొన్ని రాజకీయ పార్టీలను సంస్థలనుని షేధించాలని ఆయన సలహాయిస్తూ, బెంగాల్లో రాజ్యాంగ సమస్యను హింసా పద్ధతిలో పరిష్కరించటానికి కొన్ని పార్టీలు పూనుకున్నాయని ఆరోపించారు

కాంగ్రెసేతర ప్రభుత్వాలు అధికారంలో వున్న కొన్ని రాష్ట్రాలలో ప్రస్తుతంవున్న దురవస్థకర పరిస్థితే మిగతా ప్రాంతాలకు వ్యాపించితే, దేశ ప్రజాస్వామిక వ్యవస్థకే ముప్పువస్తుందని అన్నారు.

ఎన్నికల అనంతరం దేశ పరిస్థితిని గురించి, ముఖ్యంగా బెంగాల్ పరిస్థితిని గురించి ప్రస్తావించి, "రాజ్యాంగ సమస్య అను పిడుగుల్లో హింసాపద్ధతుల ద్వారా పరిష్కరించటానికి కొన్ని పార్టీలు యత్నిస్తున్నాయని" ఆరోపించారు.

మార్క్సిస్టు కమ్యూనిస్టులు బెంగాల్లో పైచేయి సంపాదించారంటే పరిస్థితి ఏ రూపంలో వుందో అర్థం చేసుకోవచ్చునని. శాంతిభద్రతల రక్షణకు ఎంత మూల్యం అయినా చెల్లించటానికి వెనుకాడరాదని అన్నారు. అవసరమయితే కొన్ని పార్టీలను నిషేధించాలని కోరారు.

కార్మికులు యజమానులకు మధ్య వివాదాలను పరిష్కరించడానికి చేపట్టిన "మైనో" ఉద్యమం, మిగతా రంగాలలోకి ప్రవేశించు తున్నదని, అన్నారు. ఈ ధోరణి ప్రమాదకరమయినదనిచెప్పారు. ఈ ధోరణికి ప్రోత్సహిస్తున్న రాజకీయ పార్టీలకే అది ప్రమాదకరిగా పరిణమించ వచ్చునని అన్నారు.

ఐక్యసంఘటన ప్రభుత్వ హయాంలో శాంతి, భద్రతలు మృగ్యమయినాయని ఆరోపించారు.

శాసనోల్లంఘన సాయుధ పోరాటానికి నాందియట!

బెంగాలో నూతన ప్రభుత్వం దట్టదట్టమయినదికాదని స్పీకర్ యిచ్చిన రూలింగ్ వల్ల, శాసనసభ ప్రాముఖ్యత తగ్గిందదిందన్నారు. బెంగాల్ ఐక్యసంఘటన ప్రారంభించిన 'శాంతియుత శాసనోల్లంఘన' సాయుధ తిరుగుబాటుకు నాంది అని ఆరోపించారు.

ఐక్యసంఘటనలు కాంగ్రెస్ ప్రత్యామ్నాయంకాదని, నాల్గవ ఎన్నికల అనంతరం పరిణామాలు రుజువుచేశాయి.

సిద్ధాంత, కార్యక్రమ ప్రాతిపదిక లేకుండా అవకాశవాద ధోరణితో, పలు ఐక్య సంఘటన ప్రభుత్వాలు ఏర్పడినాయి. పరిణామంగా పార్టీలు మార్చేవారికి ఎక్కువ అవకాశాలు పెరిగాయని అన్నారు.

భాషాసమస్య, అంతర్రాష్ట్రీయవివాదాలు, పునర్వ్యవస్థీకరణలు, వగైరా సమస్యల గురించి నిజలింగప్ప తన ప్రసంగంలో పేర్కొన్నారు

ప్రసంగం ప్రారంభంలో అనతికాలంలో మహాసభలకు పెద్దపీట వేస్తూ దిగ్విజయంగా చేసిన ఆంధ్ర కాంగ్రెస్ నాయకులని కాంగ్రెస్ అధ్యక్షులు శ్లాఘించారు.

నూతన పార్టీరుల స్వీకరణకు మొదట భయపడినానని, మితం ప్రోత్సాహం, పరిణతంగా దేశంలో క్లిష్ట పరిస్థితి ఎదుర్కొంటున్న సమయంలో తానే ఉన్నత పదవిని చేపటడానికి అంగీకరించానని చెప్పుకున్నారు. ఏకగ్రీవంగా అధ్యక్షపదవికి తనని ఎన్నుకున్న కాంగ్రెస్ వారికు, తన్నవ్య నిర్వహణలో తనకి తోడ్పడగలనే అనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

భూసంస్కరణలు

దున్నేవాడికి భూమి లభించేటట్లు ఒక ఏడాదిలోగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తర్కాలు తీసికోవాలని కోరారు.

రైతులకు తక్కువవడ్డీకి రుణాలు విరివిగా అందేటట్లు చూడాలని, రుణాలు మంజూరు విషయంలో వ్యవసాయాన్ని కూడా ఒక పరిశ్రమగా భావించాలని కోరారు. రైతులకు రుణాలు మంజూరు చేసే విషయంలో, బ్యాంకుల విధానం మారాలని కోరారు.

రైతులకు పరపతి సౌకర్యాల విషయంలో కొంత అభివృద్ధి జరిగినా ఇంకా జరగాల్సింది చాలా వుందని చెప్పారు.

బ్యాంకులు యిచ్చే రుణాలు ప్రస్తుతం కాలంనుండి దేశమంతటా అమలులో వున్న "అంతరవర పరిస్థితి"ని నేటినుండి రద్దు చేస్తూ రాష్ట్రపతి ఉత్తర్వు చేశారు.

హనోయ్ ప్రకటనపై అమెరికా తన సమాధానం

సేకరణకు అమెరికా యత్నం: అమెరికాదౌత్యోద్యోగి వెల్లడి

వాషింగ్టన్, జనవరి 9

వియత్నాంపై బాంబుదాడులను యుద్ధాన్ని అమెరికా ఆపివేసినట్లయితే శాంతి సంప్రదింపులకు తాము సిద్ధమేనని హనోయ్ 10 రోజుల క్రితం చేసిన ప్రకటనను అమెరికా రాయబారవర్గాలు ఇంకా పరిశీలిస్తూనే ఉన్నవని పరిణామ సమాధానాన్ని సేకరించేందుకు ప్రయత్నిస్తూన్నవని ప్రభుత్వ వర్గానికి కార్లబార్స్ నేడు చెప్పారు.

అయితే ఆ ప్రకటనపై విస్పష్టతను పొందేందుకు ఎట్టి దర్యాప్తు తీసుకుంటున్నారా అని ఒకరు ప్రశ్నించగా సమాధానం ఇవ్వటానికి బార్స్ తిరస్కరించారు. వియత్నాం విదేశాంగమంత్రి ఎన్‌గూయెన్‌కూయాన్ క్రిస్ ప్రకటనను ఇంకా తాము అధ్యయనం చేస్తున్నామని మాత్రం ఆయన అన్నారు.

రాయబార సంప్రదింపులు సాగుతున్న ఈ సమయంలో అమెరికా సైన్యంలో ఏమైనా మార్పులున్నాయా అని ఒకరు ప్రశ్నించగా ప్రభుత్వ వర్గానికి సమాధానమివ్వటానికి నిరాకరించారు.

ఏ విశిష్టతా లేకపోవడం... శ్రీ నిజలింగప్ప విశిష్టత!

"భారత రాజకీయ యోధనకు ఏ మాత్రం ఉపకరించని ఏ విశిష్టతలేని కాంగ్రెస్ నాయకులలో శ్రీ నిజలింగప్ప ఒకరని చెప్పవచ్చు. భారత దేశాన్ని నడిపించే రాజకీయ శక్తుల స్వభావ స్వరూపాలేమిటో ఈయనకు బొత్తిగా తెలిసినట్లు కనబడదు. బహుశా ఈయన ఉద్యోగం "అవునండీ అమ్మగారూ!" అని అంటూ ఉండటమే కావచ్చు అందుకాయనకు అయిష్టత లేదు..."

—శంకర్స్ వీక్లీ పొజన్యంతో

5 వ గుండె మార్పిడి రోగి మృతి

న్యూయార్క్, జనవరి 10

నేటి మధ్యాహ్నం 3.05 నిమిషాలకు గుండె మార్పిడి చేయబడ్డ రోగి లూయిస్ బ్రూక్స్ బ్రూక్స్‌లోని ఆసుపత్రిలో మరణించాడు. నేటి ఉదయమే ఆయనకు యిదే ఆసుపత్రిలో గుండె మార్పిడి ఆపరేషన్ చేయబడింది.

పంజాబు మంత్రివర్గంలో కాంగ్రెస్ చేరదా?

హైదరాబాద్, జనవరి 10

ఇక్కడ జరుగుతున్న కాంగ్రెస్ మహాసభలలో వ్యక్తమవుతున్న అభిప్రాయాలను పరిశీలించితే అధ్యక్షతన వ్యక్తులో సంకీర్ణ మంత్రివర్గంలో కాంగ్రెస్ చేరే సూచనలు ఏమీ కనబడటంలేదని పి. టి. ఐ. తెలియజేస్తున్నది.

కాంగ్రెస్ అగ్రనాయకులతో పంజాబు నాయకులు, ప్రతినిధులు జరిపిన చర్చలతో సమస్యపై ప్రతికూల అభిప్రాయాలే వ్యక్తమయినాయి.

బెంగాల్ సంతి వర్గంలో కాంగ్రెస్ చేరవచ్చునన్న నిర్ణయం నిన్న వెలువడిన అనంతరం పంజాబులోకూడా అటువంటి నిర్ణయమే చేయబడుతుందని భావించబడింది.

దేశంలో అత్యవసర పరిస్థితి రద్దు: రాష్ట్రపతి ఉత్తర్వు

న్యూఢిల్లీ జనవరి 10

1962 అక్టోబరులో చైనా దురాక్రమణ కాలంనుండి దేశమంతటా అమలులో వున్న "అత్యవసర పరిస్థితి"ని నేటినుండి రద్దు చేస్తూ రాష్ట్రపతి ఉత్తర్వు చేశారు.

డాలర్ రక్షణకు జపాన్ సహకరించదు

టోక్యో జనవరి 8

అమెరికా డాలరు విలువ విషయంలో అమెరికాకు ఎటి సహకారమూ అందించ వద్దని జపాన్ ప్రధాని ఇసాకు సాటో జపాన్ సోషలిస్టు పార్టీ నేడు కోరింది.

వియత్నాంలో యుద్ధాన్ని ముగించడం ద్వారా అమెరికా డాలర్ రక్షణను చేసుకోవచ్చని అని జపాన్ ప్రధానికి రాసిన ఒక లేఖలో వారు పేర్కొన్నారు. జపాన్‌లో ప్రధానమైన ప్రతిపక్ష సోషలిస్టుపార్టీ

వియత్నాం యుద్ధంలో అమెరికా ఉన్న దనాన్నంతటినీ బాంబుదాడులపై ఖర్చుపెట్టడం మూలంగా డాలర్ లోటు వస్తోంది. అని ఆ లేఖలో సోషలిస్టుపార్టీ పేర్కొంది.

అమెరికా డాలర్ విలువను రక్షించటానికి జపాన్ సహకరిస్తే జపాన్‌యొక్క విదేశీ మారకం చెల్లింపు స్థితి దెబ్బతినగలదని కూడా వారు హెచ్చరించారు. ఈ విజ్ఞాపనపత్రాలు ప్రధానులు ఆర్థిక మంత్రికి, లిబరల్ డెమోక్రటిక్ పార్టీయొక్క విధాన సంఘం అధ్యక్షులకి కూడా సోషలిస్టుపార్టీ పంపింది.

మైసూరు ముఖ్యమంత్రి పదవికి శ్రీ వీరేంద్ర పాటిల్?

హైదరాబాదు జనవరి 9

మైసూరు నాయకత్వ మారుతుని సమస్యను కాంగ్రెసు కొత్త అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప పరిష్కరించ గలరన్న ఆశాభావాన్ని కాంగ్రెసు మహాసభలోని ఆ రాష్ట్ర ప్రతినిధులు వ్యక్తం చేశారు.

శ్రీ నిజలింగప్ప ఆకర్షణీయమైనగల వ్యక్తి మాత్రమే ముఖ్యమంత్రి పదవిని చేపట్టగలరని తమపాలి జనతా సభ్యులు గుర్తించడమే, తమ ఆశాభావానికి కారణమని వారు తెలియజేశారు.

ప్రస్తుతం పి. డబ్ల్యు. డి. మంత్రిగా వున్న వీరేంద్ర పాటిల్ నూతన ముఖ్యమంత్రి కాగలరని వారు భావిస్తున్నారు.

శ్రీ నిజలింగప్ప ఆయన పేరును బయటకు చెప్పక పోయినా ఇటీవలి కాలంలో యువకులు బాధ్యతగల పదవులను చేపట్టాలని అంటున్నారట. శ్రీ పాటిల్ వయస్సు 45 సంవత్సరాలకు లోపే.

అయితే శ్రీ నిజలింగప్ప వ్యక్తిగత పలుకుబడి ద్వారానాక, కనీస సభ్యుల తమ ఇష్టం వచ్చిన వ్యక్తిని ఎన్నుకోవాలని శ్రీ జస్టిస్ గూడా వాదిస్తున్నారు.

(యు. ఎన్. ఐ)

పాకిస్తాన్‌తో సత్సంబంధాలు

తాష్కెంట్ ఒప్పందం ద్వితీయవార్షికోత్సవం సందర్భంగా రాష్ట్రపతి సందేశం

న్యూఢిల్లీ జనవరి 10

తాష్కెంటు ప్రకటన పరిధిలో పాకిస్తాన్‌తో మామూలు సంబంధాలు పునరుద్ధరించుకోవడానికి భారతదేశం కృత నిశ్చయమై వున్నదని రాష్ట్రపతి డా॥ జాకిర్ హుస్సేన్ నేడు తిరిగి పునరుద్ఘాటించారు

తాష్కెంటు ప్రకటన ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా నేడు విడుదలచేసిన సందేశంలో ఆయన యింకా యిలాగంగా తెలియచేశారు:

భారత-పాకిస్తాన్ మధ్య స్నేహ సంబంధాలు పాదిండానికి ఉత్తమమైన మార్గం తాష్కెంటు ప్రకటన రూపొందించిన ద్వివిధధర్మాలు ఎవ్వరు సహకార విధానం అని మేము హృదయపూర్వకంగా నమ్ముతున్నాము"

ఆయన సందేశం పూర్తిపాఠం యిలా వుంది:

రెండు సంవత్సరాల క్రిందట, యిదేరోజున తాష్కెంటు ప్రకటనపై సంతకాలు చేయడం ద్వారా భారత, పాకిస్తాన్ దేశాల నాయకులు ఉన్నతమైన రాజనీతిజ్ఞతను ప్రదర్శించారు.

ఉపఖండంలో మధ్య సంబంధాలలో ఒక మలుపు సాధించడంలోనే యీ ప్రకటన అయింది.

తాష్కెంటు ప్రకటన ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా నేడు విడుదలచేసిన సందేశంలో ఆయన యింకా యిలాగంగా తెలియచేశారు:

భారత-పాకిస్తాన్ మధ్య స్నేహ సంబంధాలు సాధించడ

ఘోష్ ప్రభుత్వంలో చేరేందుకు బెంగాల్ కాంగ్రెస్‌కు అనుమతి

కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు నిర్ణయం

హైదరాబాద్, జనవరి 9

డాక్టర్ పి. సి. ఘోష్ నాయకత్వాన వున్న మిశ్రమ మంత్రివర్గంలో చేరడానికి పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ శాసనసభా పార్టీని అనుమతిస్తూ కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నేటిరాత్రి ఇక్కడ నిర్ణయించింది.

నేటిరాత్రి యిక్కడ జరిగిన కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు సమావేశానికి నూతన అధ్యక్షుడు శ్రీ యస్. నిజలింగప్ప అధ్యక్షత వహించారు.

పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ ప్రఫుల్ చందర్, రాష్ట్ర నాయకుడు శ్రీ కంగన్ దాస్ గుప్తాలు రాష్ట్ర పరిస్థితి బోర్డుకు తెలియజేశారు.

అన్ని దృక్పథాల నుండి బెంగాల్ పరిస్థితిని పరిశీలించిన అనంతరమే మిశ్రమ మంత్రివర్గంలో చేరడానికి అనుమతిస్తూ నిర్ణయం తీసుకోబడిందని కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి సాదిక్ అలీ పత్రికా విలేకరులకు చెప్పారు.

బోర్డునిర్ణయాన్ని శ్రీ అతుల్య ఘోష్ తదితర బెంగాల్ కాంగ్రెస్ నాయకులు హర్షించారు.

వీరోదు, వంకాబ్‌లకు సంబంధించి ఏ నిర్ణయం తీసుకోలేదని సాదిక్ అలీ చెప్పారు.

ఈ పరిణామం దృష్ట్యా వీరోదు లోక్‌షిక్షణ్‌తో మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పరచడానికి అధ్యక్షత వహించిన కాంగ్రెసును అనుమతింప వచ్చునని భావించబడుతున్నది.

వీరోదు లోకసభ వచ్చే వారంలో జరుగనున్న విషయం పాఠకులకు విదితమే.

లక్ష్మణ్‌సింగ్ గిర్ నాయకత్వాన గల వంగాబ్ మంత్రివర్గంలో చేరడాన్ని గురించి ఆ రాష్ట్ర నాయకత్వం ఇదివరకే కాంగ్రెస్ అధిష్ఠాన వర్గంతో సంప్రతించింది.

శ్రీ నిజలింగప్ప అధ్యక్ష స్థానాన్ని స్వీకరించిన అనంతరం 24 గంటల్లో చేసిన ప్రథమకార్య నేడు పార్లమెంటరీ బోర్డు తీసుకున్న నిర్ణయం.

శ్రీ నిజలింగప్పతోపాటు సమావేశానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, కామరాజ్, మొరార్జీ దేశాయ్, జై బి. దాదస్, జగ్‌జీవన్‌రామ్, ఎస్. కె. పాటిల్, వక్ఫుద్దీన్ అలీ అహ్మద్, అతుల్యఘోష్‌లు హాజరయ్యారు.

ఒరిస్సాలో గణతంత్ర పరిషత్‌తో కొన్ని సంవత్సరాల క్రితం కాంగ్రెస్ మిశ్రమ ప్రభుత్వంలో చేరింది. కాంగ్రెస్ మిశ్రమ మంత్రివర్గాన్ని ఏర్పరచడం ఇది రెండవ సర్యాయం.

పరిణామన ఆలోచనగల వారంతా ఈ నిర్ణయాన్ని ఆహ్వానిస్తారని. కాంగ్రెస్ నిర్ణయం కంగా పార్లమెంటరీ పరిపాలన సాగించడం కష్టమని, పి. పి. ఘోష్ భావిస్తున్నారని శ్రీ అతుల్యఘోష్ చెప్పారు.

290 స్థానాలు గల బెంగాల్ శాసనసభలో కాంగ్రెస్‌కు 132, ఘోష్ నాయకత్వాన గల వర్తమాన ప్రజాతంత్ర సంఘటనకు 18 స్థానాలు వున్నాయి.

శ్రీ అజయ్‌ముఖర్జీ నాయకత్వాన గల బంగ్లా సంఘటన ప్రభుత్వాన్ని గవర్నర్ ధన్ విడుదలగా రద్దుచేసిన అనంతరం కాంగ్రెస్ మద్దతుతో 2 మాసాల క్రితం ఘోష్ గద్దె నెక్కిన విషయం పాఠకులకు విదితమే.

షేక్ అబ్దుల్లాపై హనుమంతయ్య దాడి

లాల్‌బహదూర్ నగర్, (హైదరాబాదు) జనవరి 9

కాశ్మీర్ విషయంలో శ్రీ షేక్ అబ్దుల్లా ఇటీవల చేసిన ప్రకటనల దృష్ట్యా ఆతడిని విదేశాలకు వెళ్ళనివ్వటం, ఏ నాడో పరిష్కారమై పోయిన విషయాలపై తర్కించడం వంటి పొరపాట్లను భారత్ సమత్వం మరల చేయదని తానానిస్తూన్నానని మైసూరు మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె. హనుమంతయ్య నేడు అన్నారు.

విషయ నిర్ణాయక సంఘం సమావేశంలో మాట్లాడుతూ శ్రీ హనుమంతయ్య పై విధంగా అన్నారు.

శ్రీ షేక్‌ను లోగడ విదేశాలకు వెళ్ళనిచ్చి నందువల్లనే అతడు పాకిస్తాన్ మిత్రదేశాలైన ఇరాన్, టర్కీ, సౌదీ అరేబియా వంటి దేశాల రాయబారులతో సంబంధాలు ఏర్పరచుకోగలిగాడని. ప్రభుత్వం శ్రీ షేక్‌ను మరలా విదేశాలకు పోనిస్తే ముస్లిం ప్రపంచంలో భారత్ వ్యతిరేక పెరిగేందుకు అవకాశ మిచ్చినట్లేనని శ్రీ హనుమంతయ్య చెప్పాడు.

శ్రీ షేక్‌కు మిగిలింది సుఖంగా, శాంతియుతంగా పైనుటూ జీవించడం మాత్రమే అని శ్రీహనుమంతయ్య అనగానే పేకకుర్రో ఒకవర్గం మాత్రం హర్షధ్వానాలు చేసింది.

శ్రీ షేక్ అబ్దుల్లా తాను భారత్ వారుడనని చెప్పుకోవటానికి తిరస్కరించారని. ఆ తరువాత 'తాత్కాలికంగా మాత్రమే పౌరుడనన్నారు. తనకోసం కాశ్మీర్ ప్రజలందరూ యిట్టి పొరపాటుకే కావాలని శ్రీ షేక్ వాంఛిస్తున్నట్లు పత్రికా ప్రకటనలు తెలుపుతున్నాయి. ఈ ప్రకటనలు తనను చాలా కలవర పెడుతున్నాయని శ్రీ హనుమంతయ్య అన్నాడు.

ఇది జాతీయ ఐక్యతకు భంగం కల్గించే విషయం కావా? అని ఆయన ఆవేగంగా పేకకుర్రలో కొందరు తప్పుట్లు పలికారు.

కాశ్మీర్ భారత్‌తోకలవటానికి ఏనాడూ ఏకగ్రీవంగా అంగీకరించలేదని పూర్వం శ్రీ షేక్ అనేవారు. ఆ తరువాత తన్ని విడిచి ఏజెన్సీలు పురోగమించటంలోనూ "స్వతంత్ర కాశ్మీర్" డిమాండ్ చేయటం ప్రారంభించాడు అని శ్రీ హనుమంతయ్య అన్నాడు.

20 మంది జేబు దొంగల అరెస్టు

కాంగ్రెస్ సభల ఆవరణలో

హైదరాబాద్, జనవరి 9

హైదరాబాదు కాంగ్రెసు మహాసభల ప్రాంగణంలో 20 మందికి పైగా జేబు దొంగలను నేడు పోలీసులు అరెస్టుచేశారు. వీరంతా మద్రాసు నగరానికి చెందిన వారు.

జేబుదొంగ వ్యాపార పద్ధతులనద్దేశ్య కర్తలు, న్యూఢిల్లీ వర్గాలను పోలీసులు జేబుదొంగల నుండి స్వాధీనపరచుకున్నారు.

జేబుదొంగలపాలిట పడిన వారిలో ఉపప్రధాని శ్రీమొరార్జీదేశాయ్ పర్సనల్ అసిస్టెంటు కూడా ఉన్నారు.

కాంగ్రెస్ బ్యాడ్జీ ధరించిన జేబుదొంగ

నేడు అరెస్టయిన జేబు దొంగలలో కాంగ్రెసు ప్రతినిధి బ్యాడ్జి ధరించిన జేబు దొంగ ఒకడున్నాడు. వీరు గోదావరి జిల్లాకు చెందిన ఒక ప్రతినిధి జేబుకొట్టి డు. 1500 రూ దొంగిలించాడు.

వరేమైదాన్ క్లబ్ గదులలో ఉన్న పాత్రికేయులకు సంబంధించిన 5 టైప్ రైటర్లు, ఒక ట్రాన్సిస్టర్, ఇతర విలువైన వస్తువులను దొంగిలించారు. అక్కడ ఉండే కాపాలాదార్లు విషయం నిర్ణయ కమిటీ సెండాల్ వద్ద కాపాలా కాయడానికి వెళ్ళారనగా పాత్రికేయుల సామానుల రక్షణ లేకుండా పోయింది.

విషయనిర్ణయసభ సమావేశం సమాప్తి

హైదరాబాద్, జనవరి 9

71 వ కాంగ్రెస్ మహాసభ విషయనిర్ణయ సభ సమావేశం నేటితో ముగిసింది.

రెండురోజులపాటు జరుగుతూ వచ్చిన నేటి రాత్రి అర్థిక పరిస్థితిపై జ్ఞప్తంగా చర్చ జరిగిన అనంతరం 8 గంటలకు సమావేశం ముగిసింది.

జనవరి 11 న లాల్ బహదూర్ వర్ధంతి

హైదరాబాదులో

హైదరాబాదు, జనవరి 9

జనవరి 11 న యిక్కడ మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి వర్ధంతి జరుపుతారు.

ఆ రోజున లోకశక్తి సమితి ఆధ్వర్యాన ఒక సభ జరుగుతుంది.

డి. ఎ. పై ప్రభుత్వ నిర్ణయానికి నిరసన

వైద్య, ప్రెస్ కార్మికసంఘాల ప్రకటన

హైదరాబాదు, జనవరి 9

కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సమాంతరాన్ని రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు కనుపుపరిత్వం పెంచకుండా యిటీవల కల్పించుపరిత్వంపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయం నుయాన నాడగు లక్షలమంది ప్రభుత్వోద్యోగుల ఆశలను పూర్తిగా నమ్మివేసిందని ఆంధ్రప్రదేశ్ ప్రెస్ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. వీరస్వామి, ప్రదేశ్ ఎస్టేట్ ఉద్యోగుల సంఘ కార్యదర్శి శ్రీ జి. రామచంద్రన్ ఒక ప్రకటనలో అందించారు.

టర్కీ విదేశాంగమంత్రి స్వదేశ పయనం

న్యూఢిల్లీ, జనవరి 9

టర్కీ విదేశాంగమంత్రి ఇషాన్ స్వాని కాగ్గా యాంగిల్ భారతదేశంలో తన ఆరు రోజుల పర్యటనను ముగించుకొని నేటి రాత్రి యిక్కడ నుంచి స్వదేశానికి పయనమై వెళ్ళారు.

విదేశీ వ్యవహారాల ఉప మంత్రి శ్రీ సురేంద్రపాల్ సింగ్. విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ రాజేశ్వరదయాల్ విమానాశ్రయంలో ఆయనకు వీడ్కోలు ఇచ్చారు.

భారత ప్రధానికి తన శుభాకాంక్షలు అందజేయవలసిందిగా ఆయన వారికి తెలిపారు.

కాంగ్రెసు కార్యవర్గానికి 9 మంది పోటీ

అధిష్ఠానవర్గం చర్యలకు శ్రీ మిశ్రా అనుమతి

హైదరాబాదు, జనవరి 9

కాంగ్రెసు కార్యవర్గానికి ఎన్నిక కావలసిన 7 స్థానాలకు 9 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. పోలింగు రేపు ఉదయం 9 గంటల నుండి 1 గంటవరకు జరుగుతుంది.

ప్రస్తుతం రంగంలోనున్న అభ్యర్థులు శ్రీయుతులు పి. వి. గుప్తా సాదిక్ అలీ, డా. రాంసుభాగ్‌సింగ్, వి. పి. నాయక్, హితేంద్రదేశాయ్, మోహన్‌లాల్ సుఖాడియా, పి. సుబ్రహ్మణ్యం, యస్. యన్. మిశ్రా కె. డి. మాలవ్యాలు.

శ్రీయుతులు పి. వి. గుప్తా, సాదిక్ అలీ, పి. పి. నాయక్, హితేంద్రదేశాయ్, డా. రాంసుభాగ్‌సింగ్, పి. సుబ్రహ్మణ్యం, మోహన్‌లాల్ సుఖాడియాలతో పాటిన ఒక జాబితాను కాంగ్రెసు అధిష్ఠానవర్గం 551 మంది ప్రతినిధులకు పంపిణీ చేశారని తెలియవచ్చింది.

శ్రీ యస్. యన్. మిశ్రా (పోరు). శ్రీ కె. డి. మాలవ్యా (ఉత్తర పదేశ్)లు పోటీ నుంచి విరమించుకోవడానికి నిశ్చయించారు. మొదట 22 గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలుచేశారు. అందులో 13గురు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. వారిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీ పి. వి. రాజు కూడ ఉన్నారు.

విషయనిర్ణయసభ సమావేశం సమాప్తి

హైదరాబాద్, జనవరి 9

71 వ కాంగ్రెస్ మహాసభ విషయనిర్ణయ సభ సమావేశం నేటితో ముగిసింది.

రెండురోజులపాటు జరుగుతూ వచ్చిన నేటి రాత్రి అర్థిక పరిస్థితిపై జ్ఞప్తంగా చర్చ జరిగిన అనంతరం 8 గంటలకు సమావేశం ముగిసింది.

అవాస్తవికమైన ప్రణాళికా విధానం

కాంగ్రెస్ మహాసభలో పలువురి విమర్శ

హైదరాబాదు, జనవరి 9

గతంలో వాస్తవ విరుద్ధమైన ప్రణాళికా విధానాన్ని అమలు జరిపారని నేడిక్కడ కాంగ్రెసు విషయ నిర్ణాయక కమిటీలో అర్థిక తీర్మానంపై జరిగిన చర్చలో పలువురు ప్రతినిధులు తీవ్రంగా విమర్శించారు

ప్రభుత్వరంగంపని చేస్తున్న తీరుతోసహా వివిధ అర్థిక అంశాలపై ప్రతినిధులు తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు.

విషయ నిర్ణాయక కమిటీకి దేశ అర్థిక పరిస్థితిపై ఉన్న ప్రధాని శ్రీ మూర్తిదేశాయ్ ఒక ప్రకటన చేశారు.

దేశంలో అర్థిక అసమానతలను నిర్మూలించలేకపోయారని, 10 అంశాల కార్యక్రమాన్ని నిజాయితీగా అమలుపరచారని ప్రతినిధులు విమర్శించారు.

లాంఛనప్రాయమైన తీర్మానం లేకుండానే చర్చను పరిసమాప్తి పరచాలని సంఘటన సభ్యులు విమర్శించారు. అర్థిక పరిస్థితిపై ఉద్రిక్తంగా చర్చ జరిగింది. పట్టణ ప్రాంతాలలోని అల్పులపై పన్నుల విధించాలని సూచించారు.

కాంగ్రెస్‌లోని యువతరం ప్రతినిధి అని చెప్పబడుతున్న శ్రీ మోహన్‌ధారియా ప్రసంగిస్తూ కాంగ్రెసును సోషలిస్టుపార్టీగా మలచడానికి రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక విప్లవం తీసుకురావడానికి విప్లవాత్మక కార్యక్రమాలను చేపట్టాలన్నారు.

కాంగ్రెసు సోషలిజాన్ని ఆమోదించినప్పటికీ, అందుకు అనుగుణమైన చర్యలను చేపట్టలేదని ఆయన విమర్శించారు.

దేశ ప్రజలలో దేశభక్తి భావాన్ని అర్థిక విప్లవం మాత్రమే ప్రేరేపించగలదని ఆయన అన్నారు.

పోషణం అక్కర్లేని పనిని సాధించడానికి మౌలికమైన మార్పులు తీసుకురావడానికి నిర్విప్త కార్యక్రమాన్ని చేపట్టాలని శ్రీ మాలవీయా తన ప్రసంగంలో తెలిపారు.

పరిపాలనా రంగంలో ప్రాథమికమార్పులు తీసుకురావాలనీ, ఎగుమతి, దిగుమతి వ్యాపారాన్ని ప్రభుత్వం చేపట్టాలని ఆయన అన్నారు.

శ్రీమతి జాతీశ్వరీప్రసాద్ ప్రసంగిస్తూ మేనేజింగు ఏజన్సీ విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వ రంగంలో కార్మిక విప్లవాన్ని తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు.

విదేశీ బ్యాంకులను, కంపెనీలను స్వాధీనం చేసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

గత 8 యేండ్లుగా నిత్యజీవిత అవసరాలు పెరగడమే గత సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెసు ఓటమికి కారణమని శ్రీ ఈశ్వరదత్త భట్టాచార్య తెలిపారు.

కేంద్ర రాష్ట్ర మంత్రులు తమభత్యాలు తగ్గించుకోవాలని శ్రీ విద్యాశీలమిశ్రా కోరారు.

రెండు దశాబ్దాలుగా కాంగ్రెసు అధికారంలో ఉన్నప్పటికీ ప్రజల ప్రాథమిక అవసరాలను తీర్చలేక పోవడం విచారకరమని శ్రీమతి ఆనంద నాయక్ అన్నారు.

కాంగ్రెస్ ఆలోచనా విధానం సోషలిజం అయినప్పటికీ, అమలు మిత్రవాద ధోరణిలో నున్నదని శ్రీ జగదీష్ అహిరాయ్ విమర్శించారు.

ప్రస్తుతమున్న క్లిష్టపరిస్థితిలో రాజకీయ, ఆర్థికసమస్యలపై విప్లవమైన నిర్ణయాలు చేయాలని శ్రీమతి సుచేతా కృపలాని తెలిపారు.

చర్చకు ఉపప్రధాని శ్రీ మూర్తిదేశాయ్ సమాధానమిస్తూ ప్రజాస్వామ్యం ఆర్థికం చేయలేకపోయిన్నా ప్రజాస్వామ్యం, సామాన్య ప్రజల సామాజిక ఆకాంక్షలే సుదీర్ఘ ప్రయోజకరమైనవని భవిష్యత్తులో రుజువు అవుతుందని అత్మ సమర్థన చేసుకున్నారు. తీర్మానంపై వచ్చిన విమర్శను ఆయన నిరాకరించారు.

శాసనసభ్యులు శ్రీ శీతారామయ్య ఆకస్మిక మృతి

హైదరాబాదు, జనవరి 9

గత సార్వత్రిక ఎన్నికలలో గన్నవరం నియోజకవర్గం నుంచి ఎన్నికైన కాంగ్రెసు శాసనసభ్యుడు శ్రీ వెలివోలు శీతారామయ్య నేటి రాత్రి ఇక్కడ ఎ. ఐ. సి. సి. పెండాల్‌లో మృతిచెందారు.

ఆయన ఎ. ఐ. సి. సి పెండాల్‌లో సాంస్కృతిక కార్యక్రమాలను తిలకిస్తుండగా గుండె నొప్పి వచ్చింది. ఆయనను లాల్ బహదూర్ నగర్‌లోని దివ్యజ్ఞానికి తీసుకు వెళ్ళుతూనే మృతిచెందారు. (యు ఎన్. ఐ.)

నిజలింగప్ప ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

జిల్లా, రాష్ట్ర రాజకీయ మహాసభల్లో యువకులకు ఇతోధిక స్థానం యివ్వాలి.

దేశాన్ని పాలించగల శక్తి కాంగ్రెస్‌కే వుంటు

దేశంలోని అన్ని ప్రాంతాలలో బలం వున్న ఏకైక పార్టీ కాంగ్రెస్. ఈ దేశ ప్రయోజనాలను నిర్వహించగల శక్తి. ప్రస్తుతం ఒక్క కాంగ్రెస్‌కే వున్నాయి. దేశానికి ముందుకూడా కాంగ్రెసువల్లనే ముక్తి. అందువల్ల ముందు మన ఐక్యతే మనం దక్కుబెట్టుకోవాలి. దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యలపై కాంగ్రెసువాదులు ఎవరి యిష్టం వచ్చినట్లు వారు మాట్లాడ్డం సరికాదు.

భాషా సమస్య

అధికార భాషా బిల్లుకోసం పార్లమెంటు ఆమోదించిన విధానానికి వివరణలో భాషా చేర్చిన సవరణలవల్ల ఉత్పన్నమయిన వివాదం గురించి కేంద్ర ప్రభుత్వంతో నేను చర్చించవలసివుంది. పార్లమెంటు ఆమోదించిన భాషా సవరణలివ్వడం వల్ల దక్షిణాది ప్రజలకు నెహ్రూ యిచ్చిన హామీలకు వక్రభాష్యం ఏర్పరిచింది.

బిల్లు అమలులో ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే, తగు సమయంలో, వాటి పరిష్కారానికు తర్కించ తీసికోవాలి.

కేంద్ర రాష్ట్ర సంబంధాలు

రాష్ట్ర ప్రభుత్వాలకు యింకా హక్కు అధికారాలు అల్పక వసుడు సమకూర్చుటం ద్వారా, తమ ప్రయోజనాలకు కేంద్రంమీద నెత్తుకుండా తగు తర్కించ తీసికోవాలి.

కేంద్ర రాష్ట్రాలమధ్య ప్రస్తుతం వున్న సంబంధాలను పునఃపరిశీలించాలి. ప్రస్తుతం వున్న సంబంధాలు గందరగోళంగావున్నాయి అన్ని పక్షాలకు సంతృప్తికరంగా ఈ సమస్య పరిష్కారం కావాలి.

5 వ ఆర్థిక కమిషన్ అధ్యక్షులుగా శ్రీ హనుమంతయ్య?

న్యూఢిల్లీ, జనవరి 10

ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే 5 వ ఆర్థిక కమిషన్ అధిపతిగా శ్రీ కె. హనుమంతయ్యను నియమించవచ్చునని తెలుస్తోంది. ఈయన పరిపాలనా సంస్కరణల కమిషన్‌కు ప్రస్తుతం అధ్యక్షులు.

హనుమంతయ్య పేరును మాజీ పదవికి మూర్తి సూచించుతున్నారు. మాజీ ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, ఆ పదవిలో నియమించాలని హోం మంత్రి చవాన్ ప్రధాని ఇందిరాగాంధీకి సూచించుతున్నట్లు తెలుస్తోంది.

మరో మాజీ ఆర్థికమంత్రి చింతామణి దేశముఖ్‌ను ఈ పదవిలో నియమించాలని ఎకానామిక్ సంఘం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ గాడ్గిల్ కోరుతున్నారు.

శ్రీ జయప్రకాష్‌తో శ్రీ అబ్దుల్లా భేటి

న్యూఢిల్లీ, జనవరి 9

శ్రీ షేక్ అబ్దుల్లా నేటిరాత్రి యిక్కడ శ్రీ జయప్రకాష్ నారాయణ్‌తో సమావేశమయ్యారు.

ఆ సమావేశంలో మీర్జా అఫ్జల్ బేగ్, శ్రీయుతులు కరణ్‌సింగ్, జి. జి. సింగ్‌లు కూడా పాల్గొన్నారు.

రాష్ట్రపతి సందేశం

(1 వ పేజీ తరువాయి)

త్నంలో ఎలాంటి మరుగులు లేకుండా యే సమస్యనైనా చర్చించ డానికి మేము సదా సిద్ధంగా వుంటాము.

విజ్ఞానశాస్త్రం, సాంకేతిక శాస్త్రం బహుముఖంగా పురోగమిస్తున్నది. అందువల్ల వివిధ దేశాల మధ్య దూరం క్రమేణా తగ్గిపోతున్నది.

యెలాంటి ఆటంకులు లేకుండా స్వేచ్ఛగా తమ అభిప్రాయాలు చెప్పుకొనడానికి వివిధ దేశాల ప్రజలకు ఈ ప్రకటన వల్ల ప్రోత్సాహం లభిస్తున్నది.

సాంస్కృతిక, మతసంబంధమైన వారసత్వంలో భాగం పంచుకొన్న ఉభయ దేశాల ప్రజల యాత్రలుగూడా సాగిస్తున్నారు. ఇలా జరుగడం ఉభయ దేశాల మధ్య మరింత సత్సంబంధాలను యేర్పాటు చేయగలదని భావిస్తున్నాము. భారతదేశంలోని మేము దీన్ని హర్షిస్తాము.

స్వేచ్ఛపురోగతి పరిణామాలను అనుసరించడానికి మన ప్రజలను హక్కుపుంచి, ముఖ్యమైన మన సమస్యల అన్నింటికీ సమగ్ర అంగీకృత పరిష్కార మార్గాలు కనుగొనడానికి సహకరించాలి. మనం అనుసరించాలి.

మన సంబంధాలలో మామూలు పరిస్థితి నెలకొల్పుటానికి అన్ని ప్రయత్నాలు కొనసాగించాలని మేము పునరుద్ఘాటిస్తున్నాము. తాష్కెంటు ప్రకటన మానవ సంబంధాలలో ప్రవేశిస్తున్న రాష్ట్రాలు భారత పాకిస్తాన్ నాయకులు కలసి, చర్చలు జరుపుకొనగలరని మన ఉపఖండంలోని ప్రజలందరికీ లాభదాయకంగా ఉభయ దేశాలమధ్య శాశ్వతమైన మైత్రి నాధింపబడగలదని ఆశిస్తున్నాము.

ప్రధాని సందేశం

న్యూఢిల్లీ, జనవరి 9

తాష్కెంట్ ఒప్పందానికి అనుగుణంగా పాకిస్తాన్‌తో స్నేహపూర్వక సంబంధాలను, పరస్పర సహకార సంబంధాలను నెలకొల్పుకోవాలని భారతదేశం వాంఛిస్తున్నదని ప్రధాని ఇందిరాగాంధి, టర్కీ విదేశాంగ మంత్రి ఇషేక్ హాజీకి స్పష్టం చేశారు.

భారత దేశంలో టర్కీ విదేశాంగ మంత్రి అధికార హోదాలో పర్యటించిన అనంతరం వెలువడిన సంయుక్త ప్రకటనలో ఆయన భారత-పాకిస్తాన్ దేశాల మధ్యగల వివాదాలు శాంతియుతంగా పరిష్కరించడానికి గల ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

అయితే భారత-పాక్ సంబంధాలమీద టర్కీ విధాన మేమిటో ఈ సంయుక్త ప్రకటన వెల్లడి చేయలేదు.

పశ్చిమాసియా సమస్య అన్ని పక్షాలకూ సంతృప్తికరంగా ఉండేలా పరిష్కరించడానికి గల ఆశాభావాన్ని సంయుక్త ప్రకటన వ్యక్తం చేసింది.

భారత-టర్కీ దేశాలకు సంబంధించినంత వరకు సమస్యలేమీ లేవని. ఉభయ దేశాల మధ్య సహకారం పెంపొందగలదని, ఈ సంయుక్త ప్రకటన వ్యక్తం చేసింది.

ఉత్తర వియత్నాంపై బేషరతుగా బాంబు దాడులు నిలుపుచేయాలి

600 మందికి పైగా ఢిల్లీ విశ్వవిద్యాలయ అధ్యాపకుల డిమాండ్

న్యూఢిల్లీ, జనవరి 9

వియత్నాంలో అమెరికా అనుసరిస్తున్న వైఖరిని ఖండిస్తూ, ఉత్తరవియత్నాంపై తక్షణం బేషరతుగా బాంబుదాడులు విరమించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ విశ్వవిద్యాలయ అధ్యాపకులు 600 మందికి పైగా నేడొక ప్రకటన చేశారు.

వీరి ప్రకటన స్థానిక దిన పత్రికలో అడ్వర్‌టైస్‌మెంట్‌గా రేపు వెలువడుతుంది.

"వియత్నాంలో అమెరికా జరుపుతున్న దుర్మార్గమునకు వ్యతిరేకంగా వ్యక్తమౌతున్న ప్రపంచ వ్యాపిత నిరసనలో మేము చేరుతున్నాం" అని అధ్యాపకులు నేడిక్కడ పత్రికాగోష్ఠిలో విడుదల చేసిన నాలుగు అంశాల ప్రకటనలో తెలిపారు.

వీరు వియత్నాం ప్రజలపట్ల తమ సంఘీభావాన్ని ప్రకటించారు. తక్షణం బేషరతుగా అమెరికా బాంబుదాడులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అమెరికన్ దుర్మార్గమునకు తక్షణం ముగింపుదానికి అంతర్జాతీయ కంట్రోలింకమిషన్ అధ్యక్షులుగా భారత దేశం తక్షణం తగు చర్యలు తీసుకోవాలని ప్రధానిని కోరారు.

తమ ఆక్షేపణ పెండుపు నీచరిండ దానికి మూడు దినములకు నిరాకరించారని అధ్యాపకుల ప్రతినిధి ఒకరు పత్రికల వారికి చెప్పారు.

హర్యానా ప్రభుత్వంచే కొఠారి కమిషన్ సిఫారసుల ఆమోదం

చండీగఢ్, జనవరి 9

కొఠారి కమిషన్ సిఫారసులను హర్యానా ప్రభుత్వం ఆమోదించింది. 1967 డిసెంబరు 1 వ తేదీనుంచి అమలులోకి వచ్చేటట్లుగా ప్రభుత్వ ఉపాధ్యాయుల వేతనాలపెంపును పునర్నిర్ణయించడానికి నిర్ణయించారు.

ఐరాసకు ఫ్రాన్స్ సైనిక సహాయం

పశ్చిమాసియా సమస్యా పరిష్కారానికై

పారిస్, జనవరి 9

పశ్చిమాసియా పరిష్కారానికై అమెరికా చేసిన ఒప్పందాలను అమలుజరిపేందుకు ఐరాసకు ఫ్రాన్సు సైన్యాన్ని పంపగలదని ఫ్రాన్సు అధ్యక్షుడు డీగోల్ సదా లేఖలో తెలిపారు.

ఇజ్రాయిల్ మాజీ ముఖ్యమంత్రి దేవిడ్ బెన్‌గురియన్‌కు డిసెంబరు 30 న రాసిన ఒక లేఖలో డీగోల్ పై విధంగా పేర్కొన్నారు.

నవంబరు 21 న తాను జరిపిన పత్రికా గోష్ఠిలో తన ప్రకటనలో యూరుపుకు అవమానకరమైన విషయం ఏమీలేదని డీగోల్ పేర్కొన్నారు.

అరబ్ ప్రాంతాలను ఆక్రమించిన ఇజ్రాయిల్ సైనికులు ఉపసంహరించవలసిన. ఇజ్రాయిల్‌ను ప్రక్కదేశాలవారు గుర్తించడంద్వారా ఈ సమస్యను బలాన్ద్వారా పరిష్కరించడం పాడ్యమని డీగోల్ తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

అందుకు రాజకీయంగానూ, ప్రత్యక్ష రంగంలోనూ సహకారం చేయటానికి ఫ్రాన్సు తయారుగా ఉన్నదని ఆయన పేర్కొన్నారు.

యుద్ధవ్యతిరేక అమెరికా నావికులకు స్వీడన్ ఆశ్రయం

సాల్ హోమ్, జనవరి 9

వియత్నాం యుద్ధాన్ని వ్యతిరేకించిన నలుగురు అమెరికా నావికులకు రాజకీయ ఆశ్రయం ఇవ్వటానికి నేడు స్వీడన్ ప్రభుత్వం అంగీకరించింది.

డిసెంబరు 29 న మార్మో నుండి తప్పి నలుగురూ స్వీడన్ చేరుకొన్నారు. రాజకీయాశ్రయంపై వారి అభ్యర్థనను పరిశీలించే బాధ్యత కమిషన్ ఆమోదించే వరకూ స్వీడన్‌లో ఉండేందుకు వారికి తాత్కాలిక వీసాలు ఇవ్వబడ్డాయి.

ఈ కమిషన్ నేడు ఏకగ్రీవంగా వారికి ఆశ్రయం ఇవ్వాలని ఆమోదించింది.

ఈ నలుగురు అమెరికా వ్యక్తులు హోవర్‌టెయిలీ, జాన్‌వారిల్లా, క్రాగ్‌ఎండెర్సన్, మేథేర్ లిండ్బెర్గ్‌లు 19 మంది 21 ఏళ్ళలోపు యువకులే.

యోకోహామా హార్బర్‌నుండి తన నౌకనుండి దిగుతున్న తమవారి తిరుగుబాటు బోటియట్ యూనియన్‌లో రెండు నెలలపాటు ఉన్నారు. ఆ సమయంలో వారు ఎన్నో జాయింట్ పెరిగిన ఇంటర్వ్యూలు పాల్గొన్నారు.

యూరప్ దేశాల వియత్నాంయుద్ధ వ్యతిరేక కమిటీ

పారిస్‌లోని అమెరికావారిచే స్థాపన

పారిస్, జనవరి 8

పారిస్‌లోని అమెరికా కమిటీ ఆధ్వర్యంలో యూరపు దేశాల వియత్నాం యుద్ధ వ్యతిరేక కమిటీ నిన్న ఇక్కడ స్థాపించబడింది. ఇరువదేశాలలోని అమెరికా ప్రజాయుద్ధవ్యతిరేకతను వ్యక్తపరిచేందుకు ఏర్పరచబడిందని స్థాపకులు ప్రకటించారు.

కాంగ్రెస్ మహాసభలో వినవచ్చిన కొన్ని పనిడిపలుకులు

హైదరాబాద్, జనవరి 9

హైదరాబాద్ కాంగ్రెస్ మహాసభ ప్రతి విధుల నోటివెంట వినవచ్చిన మాటలలో సనందయిన కొన్ని వదుకులు.

"హర్యానాలోని ఒక గ్రామం జనాభా అంతా కలిస్తే రెండువేలు. ఆ గ్రామంలో కాంగ్రెస్ సభ్యత్వం 6 వేలు.

(శ్రీ సుల్తాన్ సింగ్)

* * *

నాగ్పూర్ సభ్యత్వం కాంగ్రెస్‌సమత్రంగా మార్చింది.

(శ్రీమతి సీతాదేవి)

* * *

కాంగ్రెసు వాదులు ఎప్పుడూ ఎందుకు అధికారం గురించే ఆలోచిస్తారు? మీగతా వారి విజయం బయట పడేందుకు ఎందుకు అవకాశం యివ్వరు?

(శ్రీ ప్రఫుల్ గోస్వామి)

* * *

ఒకవ్యక్తి గురించి అందరూ వేసేటప్పుడు ఆయన దుస్తులు, తినేతిండి గురించి ఎక్కువ శ్రద్ధ చూపవద్దు. అవలక్షణ వదులుచుంటే? అని చూడాలి.

(డాక్టర్ కరణ్‌సింగ్)

క్రియాశీల సభ్యుల త్రాగుడుకు అనుమతి

కాంగ్రెస్ మహాసభకు అనధికార తీర్మానం

హైదరాబాద్ జనవరి 9

పార్టీలోని క్రియాశీల సభ్యులు త్రాగడాన్ని ఉన్న విషయాన్ని తొలగించాలని ఢిల్లీకి చెందిన శ్రీ జగదీష్ దేశాయ్ పేరుతో ఒక అనధికార తీర్మానం ప్రస్తుత కాంగ్రెస్ మహాసభ ముందున్నది.

దేశంలో రాష్ట్రాలను రద్దు చేసి దేశాన్ని 5 మండలాలుగా విభజించాలని శ్రీ బిష్ణులాల్ మహతా ఒక అనధికార తీర్మానాన్ని ప్రతిపాదించారు. కాలికల వివాహ వయస్సు పరిమితిని పెంచాలని శ్రీ పురణ్ సింగ్ ఆజాద్ తీర

విశాలాంధ్ర

తాష్కెంట్ ఒప్పందం ద్వితీయ వార్షికోత్సవం

చరిత్రాత్మకమైన తాష్కెంటు ఒప్పందం కుదిరి నేటికి రెండు సంవత్సరాలు ముగిసింది.

భారత - పాకిస్తాన్ సోదర దేశాలమధ్య కాశ్మీర్ సమస్యపై ఏర్పడిన వివాదాన్ని అవకాశంగా తీసుకొని ఆంగ్లో - అమెరికన్ సామ్రాజ్యవాదులు ఉభయ దేశాలమధ్య శాశ్వత వైరాన్ని రగుల్కొల్పడానికి, తద్వారా తమ ఆధిపత్యాన్ని చెలాయించడానికి 1947 నుండి ఎడతెగని ప్రయత్నాలు చేశారు. పాకిస్తాన్‌ను సాయుధంచేసి పురిగొల్పారు. చివరకిది ఉభయ దేశాలమధ్య సాయుధ సంఘర్షణకు దారి తీసింది.

1966 జూన్ 11 వ తేదీన తాష్కెంటులో సోవియట్ ప్రదర్శించిన అపూర్వ రాజనీతిజ్ఞత ఫలితంగా ఉభయ దేశాలమధ్య బలప్రయోగ విసర్జనకు శాంతియుత సంప్రతింపుల ద్వారా అన్ని వివాదాలను పరిష్కరించుకొనడానికి ఒప్పందం కుదిరింది.

ఈ ఒప్పందం కుదిరిన రోజునే 11 వ తేదీ తెల్లవారుజామున నాటి భారత ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఆకస్మికంగా మృతి చెందడం భారత ప్రజలకేగాక సోవియట్ ప్రజలకు గాఢ సంతాపం కల్గించింది.

ఈరెండు సంవత్సరాలుగా తాష్కెంటు ఒప్పందాన్ని అమలు జరపడానికి ఉభయ దేశాలకు సోవియట్ నిరంతరం తమ సుహృద్భావపూరితమైన సహకారాన్ని సలహాలను అందించుతూనే ఉంది. అవసరమైతే తాష్కెంట్ ద్వితీయ సమావేశం ఏర్పరచడానికి కూడా సోవియట్ తన సంసిద్ధతను ఇటీవల పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ తమ దేశ పర్యటనకు వచ్చినపుడు తెలియజేసింది.

కాని ఆంగ్లో అమెరికన్ సామ్రాజ్యవాదులు ఒక వైపున, చైనా నాయకులు మరొక వైపున పాకిస్తాన్ భారతదేశాలమధ్య అనేక విధాలుగా తగవులు పురిగొల్పడానికే యత్నాలు చేస్తున్నారు. తాష్కెంటు ఒప్పందం అమలు జరగకుండా అనేక చిక్కులు కల్గిస్తున్నారు. దీనికితోడు ఉభయ దేశాల్లోని అభివృద్ధి నిరోధక శక్తులు తాష్కెంటు సరళిని భగ్నం చేయడానికి ఉభయ దేశాలమధ్య సామరస్యపూర్వక సంబంధాలను చెడగొట్టడానికి తమ దుష్ప్రయత్నాలు సాగిస్తూనే ఉన్నాయి

అందుచే నేడు తాష్కెంటుసరళిని పెంపొందించి ఆ ఒప్పందం ప్రాతిపదికపై ఉభయ దేశాలమధ్య స్నేహ సంబంధాలను మరింత దృఢతరం చేయవలసిన బాధ్యత అభివృద్ధికరవాదులందరిపైనా ఉంది.

ఇందుకుగాను ఉభయ దేశాలమధ్య వాణిజ్య, ఆర్థిక తదితర సంబంధాలను పూర్తిగా పునరుద్ధరించడమేగాక కాశ్మీర్ వివాదాన్ని శాశ్వతంగా పరిష్కరించడానికి నెహ్రూ సూచించినట్లు 1949 యుద్ధ విరమణరేఖ ప్రాతిపదికగా అవసరమైన సర్దుబాట్లతో అంతర్జాతీయ సరిహద్దు రేఖను ఉభయ దేశాలమధ్య ఏర్పరచుకోవడం ముఖ్యం.

కాశ్మీరు నాయకుడు షేక్ అబ్దుల్లా తనవిడుదల అనంతరం భారత్ పాక్ సోదర దేశాలమధ్య మైత్రికి ప్రతిపదికగా కాశ్మీర్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించుకోవాలని ప్రకటించారు. తాష్కెంట్ ఒప్పందాన్ని పూర్తిగా అమలు పరచాలని అన్నారు

అబ్దుల్లా ప్రకటన గురించి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వ్యాఖ్యానిస్తూ కాశ్మీరు విషయంలో భారతప్రభుత్వ ప్రకటిత విధానాలలో ఎటి మార్పు ఉండబోదనీ అయితే ఆ పరిధిలోనే అనేక సర్దుబాట్లకు అవకాశం ఉందనీ తెలియజేశారు ఫలితం ఉండేటట్లయితే పాక్ అధ్యక్షుని కలుసుకొనడానికి తాముసిద్ధం అని తీసుకోడానికి సంసిద్ధమని అన్నారు

1947 లో కాశ్మీరు భారతదేశంలో అంతర్భాగమైంది ఇదితిరుగులేని నిర్ణయం 20 సంవత్సరాల చరిత్ర లో భాగం భారత రాజ్యాంగ చట్టం 370 నిబంధన ప్రకారం కాశ్మీరు భారతదేశంలో అంతర్భాగంగా గుర్తిస్తూనే కొన్ని ప్రత్యేక హోదాలను, సౌకర్యాలను కాశ్మీరు ప్రజలకు యిచ్చింది ఈ ప్రత్యేక ప్రతిపత్తి ఎంతమాత్రం తగ్గించే సమస్యలేదు సరికదా దీనిని మరింత విస్తృతం చేయడం కాశ్మీరు ప్రజల అనుమానాలను నివృత్తి చేయడానికి కాశ్మీరులో నిజమైన ప్రజాస్వామిక విధానం పెంపొందడానికి సరియైన మార్గం.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి పేర్కొన్నట్లు కాశ్మీర్‌కు భారతదేశ అంతర్భాగంగానే మరింత విస్తృతమైన స్వపరిపాలనాధికారాలను కల్గించడం, 1947 యుద్ధవిరమణ రేఖే ప్రాతిపదికపై పాకిస్తాన్‌తో సరిహద్దుల నిర్ణయానికై సంభాషణలకు పూనుకోవడం ఇటు కాశ్మీర్ సమస్య శాశ్వత పరిష్కారానికి, అటు భారత పాక్ దేశాల మధ్య దృఢ మైత్రికి పునాది కాగలదు.

తాష్కెంటుసంధిని ముందుకు తీసుకొనిపోవడానికి మార్గమిదే

మార్క్సిస్టు పార్టీలో విభేదాలు

శ్రీ గోపాలన్ నిరాకరణ

కొచ్చిన్, జనవరి 8

మార్క్సిస్టుపార్టీ నాయకత్వంలో విభేదాలు ఉన్నాయన్న వదంతులను నిరాకరిస్తూ, ఏ పార్టీలో అభిప్రాయ భేదాలులేవని నేటి శుక్రవారం జరిగిన ఒక వార్తకా గోష్ఠిలో కేరళ మార్క్సిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ గోపాలన్ ఎదురు ప్రశ్నవేశారు.

కేరళ రాష్ట్ర మార్క్సిస్టుపార్టీ కార్యదర్శిగా ఎన్నికైన తరువాత మొదటి సారిగా పత్రికా గోష్ఠిలో పాల్గొంటూ ఆయన తమ పార్టీలో సిద్ధాంత సమస్యలపైనా ఇతర ముఖ్య సమస్యలపైనా 'శీఘ్రమైన' తర్కములు జరుగుతాయనీ అవి తమ పార్టీ విధానాలకు అనుకూలమేనని అన్నారు

కొందరులకు భూమిదేహస్థుకల్పించే పథకంగాఉపకరించటం జరిగేయవలసిందిగాతమపార్టీ కేరళప్రభుత్వాన్ని కోరిందని ఆయనఅన్నారు.

తమ పార్టీపై వస్తున్న విమర్శలను ఆయన నిరాకరిస్తూ సమర్థులు వారు ఆశించిన ఫలితాన్ని పొందరేనీ. తమ పార్టీకి ప్రజాబలంపై నమ్మకం ఉందనీ ఆయన అన్నారు. (యు.ఎన్.ఐ.)

రేణూ చక్రవర్తి, తదితరులపై కేసుల దాఖలు

కలకత్తాలో పోలీసులచే

కలకత్తా, జనవరి 8

కమ్యూనిస్టు నాయకురాలు శ్రీమతి రేణూ చక్రవర్తి, మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి లావణ్య సరాహోష్ లతో 205 మంది శ్రీ వాలంటీర్లపై నేడు కలకత్తా చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ కోర్టులో పోలీసులు కేసులు దాఖలు చేశారు.

ఐక్యసంఘటన శాసనోల్లంఘన ఉద్యమ సందర్భంగా, నిషేధాజ్ఞలను ధిక్కరించి ఉద్యమం నడిపిన సందర్భంగా డిసెంబరు 19న వారిని పోలీసులు అరెస్టు చేశారు.

(యు. యస్. ఐ)

విశాఖజిల్లా కరువుపరిస్థితులదృష్ట్యా 10 వేలటన్నుల బియ్యం అవసరం

రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లాకమ్యూనిస్టు మహాసభ విజ్ఞప్తి

విశాఖ, జనవరి 8

అనావృష్టికీ, కరువుకూ గురియైన జిల్లా ప్రజలకు నెలకు 10 వేల టన్నుల బియ్యాన్ని అందించాలనీ, కేంద్ర ప్రభుత్వోద్యోగులకు, బ్యాంకు ఉద్యోగులకు అధిక ధరలకు పేరుగాంచిన విశాఖనగరాన్ని మొదటి తరగతి నగరంగా పరిగణించి తదనుగుణంగా అలవెన్సులు పెంచాలని విశాఖజిల్లా కమ్యూనిస్టుపార్టీ మహాసభ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

అధునిక పారిశ్రామిక నగరంగా త్వరితగతిని అభివృద్ధి చెందుతున్న విశాఖపట్టణంలోని పురమందిరంలో విశాఖజిల్లా కమ్యూనిస్టు మహాసభ డిసెంబరు 30, 31, జనవరి 1 తేదీలలో అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో దిగ్విజయంగా ముగిసింది.

ప్రతినిధులు

మహాసభకు 8 తాలూకాలనుండి కార్మిక, రైతు ఉద్యమాలలో అరిటేరిన 20 సంవత్సరాల నవయువకుల నుండి 70 సంవత్సరాల వయోవృద్ధుల వరకు గల 119 మంది ప్రతినిధులు హాజరయ్యారు. వింతపల్లి తాలూకా నుండి గిరిజన ప్రతినిధులు. పశ్చిమాలోని అధునిక పరిశ్రమలకు చెందిన కార్మిక ప్రతినిధులు అనేక వీరోచిత పోరాటాలు నడిపిన చిట్టివలస కార్మిక ప్రతినిధులు. పార్టీ కొత్తగా వ్యాపిస్తున్న శృంగవరపుకోట తాలూకా ప్రతినిధులు ముగ్గురు మహిళా కార్మిక ప్రతినిధులు యీ మహాసభకు ఉత్తేజాన్ని కలిగించారు.

వెలగా వీరభద్రరావు ఎర్రజెండాను ఏగురవేయటంతో సభా కార్యక్రమం ప్రారంభమయింది. కామ్రేడ్స్ గువేరా, జయబహదూర్, కె. యస్. నరసింహం, శాంతారావాయి, విమలాదేవి టి. వి., పటేల్ రావు, పుష్పలత్లి రామచంద్రారెడ్డి గిబ్బెట గోపాలరెడ్డి, సంపాదకుల్. యం. గుప్తా మూర్తి, రామమనోహర్ లోహియా, ఓంకారనాథ్‌శాస్త్రి, ఉక్కు కర్మాగార ఉద్యమవీరుడు మృతికి సంతాపాన్ని తెలియజేయటంతో మొదటిరోజు ఉదయం కార్యక్రమం ముగిసింది.

మధ్యాహ్నంనుండి రాష్ట్ర కమిటీ ప్రతినిధియైన శ్రీ రాజబహదూర్ గౌడ్ అంతర్జాతీయ పరిస్థితులను గురించి, జాతీయ సమస్యలను గురించి మూడుగంటలపాటు వివరించారు. పద్నాలుగేళ్లు అనేక ఆస్తిదాయక ఆమోదించింది గత మూడు సంవత్సరాల నుండి వర్షాభావం వలనంగా పంటలు పండక విషమిస్తూ వచ్చిన ఆహార సమస్య యీనాడు మరింత తీవ్రమైనదనీ, ఇంతకు పూర్వం ఎరుగనంతగా ప్రజలు ఆకలి బాధలతో అలమటించిందని, ఇంతటి నష్టాలకు మెరకు కడుపువారు ఇదమిత్థం విశాఖ ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే 10 వేల టన్నుల బియ్యాన్ని చౌకధరలకు 10 వేల టన్నుల బియ్యాన్ని చౌకధరలకు డిపోల ద్వారా సరఫరా చేయాలనీ, మంచినీటి బావుల త్రవ్వకాన్ని చేపట్టాలనీ, కరువు ఎనుల నిమిత్తం లగిసంత నిధిని కేటాయించాలనీ, పశువులకానికి ఏర్పాట్లు చేయాలనీ, పంటలు దెబ్బతిన్న మేరకు రైతులకు కిస్తు రెమిషన్ యిస్తుండాలనీ, ఋణాలు వసూళ్ళను నిలుపుదల చేయాలనీ కోరుతూ తీర్మానించబడింది, పంచవార కంట్రోల్‌ను పునరుద్ధరించి చౌకధరకు గతంలో వలే పూర్తి కోటా యివ్వాలని కోరారు.

విశాఖలో నెలకొల్పుతున్న పరిశ్రమలలో ఆ పరిశ్రమల నిమిత్తం భూములను కోల్పోయిన రైతులూ, వివిధ పరిశ్రమల నిర్మాణంలో అనుభవం గడించిన నిపుణులూ, తదితర స్థానిక నిపుణులూ అనువైన ఉద్యోగవసతినికల్పించాలనీ, రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు కేంద్రం కడుపుభరత్యంతో సమానంగా కడుపుభరత్యాన్ని పెంచాలనే కోర్కెను బలపరుస్తూనూ, ఆంధ్ర స్టీల్ ఫ్యాక్టరీ కార్మికులు తమ సంఘాన్ని నిర్మించుకునే హక్కుకు మూడునెలలనుండి సాగిస్తున్న పోరాటాన్ని ఉగ్రపరిస్తూనూ తీర్మానాలు ఆమోదించబడ్డాయి.

ఒక ప్రక్కన అనపీశాఖ అధికారుల నిర్బంధాలను, మరియొక ప్రక్కన ముఠాదారుల దోపిడికి గురియౌతున్న గిరిజనులకు ప్రత్యామ్నాయ సౌకర్యాలు కల్పించేవరకు పోడు వ్యవసాయాన్ని అనుమతించాలని, ముఠాదార్ విధానాన్ని వెనువెంటనే రద్దుచేయాలని తీర్మానించబడింది.

రు. 25,000 పార్టీనిధి వసూలుకు పిలుపు :

జిల్లాలో రోజు రోజుకూ బలపడుతున్న పార్టీ, ప్రజా ఉద్యమాల నిర్మాణానికి, నిర్వహణకు అవసరమైన 25,000 రూపాయల నిధిని ఏప్రియల్ నెలలోగా వసూలు చేయాలని నిర్ణయించబడింది.

సమితి ఎన్నికలు

అనంతరం 35 మందితో గూడిన జిల్లా సమితిని, 9 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర నాయకత్వం కోరిక మన్నించి రాష్ట్రకార్యదర్శులు నీలకంఠం, శ్రీ విజయకుమార్‌ను రిలీవ్ చేస్తూ యం. సి. భద్రంను జిల్లా సమితి కార్యదర్శిగా ఎన్నుకోవడంతో మహాసభ ముగిసింది.

బహిరంగసభ

మూడవ రోజు సాయంత్రం మునిసిపల్ స్టేడియంలో జరిగిన బహిరంగసభలో శ్రీముఖులు విజయకుమార్, రాజబహదూర్ గౌడ్, భద్రం కమ్యూనిస్టుపార్టీ అభివృద్ధిచెందుతున్న దనీ, కమ్యూనిస్టుపార్టీ అభివృద్ధిచెందుతున్న కొద్దీ గురియౌతున్న గిరిజనులకు ప్రత్యామ్నాయ సౌకర్యాలు కల్పించేవరకు పోడు వ్యవసాయాన్ని అనుమతించాలనీ, ముఠాదార్ విధానాన్ని వెనువెంటనే రద్దుచేయాలనీ తీర్మానించబడింది.

కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను ప్రతిఘటించి ఓడించండి

కృష్ణాజిల్లా కమ్యూనిస్టుపార్టీ మహాసభ సందర్భంగా ప్రజానీకానికి రాష్ట్ర కమ్యూనిస్టులు పిలుపు

గుడివాడ, జనవరి 7

పార్లమెంటరీ ప్రజాస్వామ్య రక్షణకు యావత్ ప్రజాతంత్రవాదులు సమైక్యమవ్వాలని, కేంద్ర కాంగ్రెసు ప్రభుత్వ దుర్మార్గపు కుట్రలను ప్రతిఘటించి ఓడించేందుకు కంకణధారులు కావాలని నేడిక్కడ జరిగిన బహిరంగసభలో రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఉద్ఘాటించారు

కృష్ణాజిల్లా కమ్యూనిస్టుపార్టీ 9 వ మహాసభ సమాప్త మయిన సందర్భంగా జరిగిన ఈబహిరంగసభకు జిలాసమితి కార్యదర్శిగా తిరిగి ఎన్నికయిన శ్రీదారవరి నాగభూషణరావు అధ్యక్షత వహించారు.

ఈ బహిరంగసభలో ఆంధ్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ గుజ్జర్ల యలమందారెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ రాజగోపాలరావు కానసనా మాజీ ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు నల్గొండజిల్లా కమ్యూనిస్టు పార్టీ సమితి సహాయ కార్యదర్శి శ్రీ వి. భద్రకృష్ణలు ప్రసంగించారు.

కొమరయ్య పల్లయందారెడ్డి ప్రసంగిస్తూ కాంగ్రెసు ప్రభుత్వ దివాళాకోరు విధానాలను తూర్పారబట్టారు. యావన్మంది ప్రజలకు అత్యంత ప్రధాన సమస్యయిన ఆహారసమస్యను 20 ఏండ్ల పరిపాలనా కాంగ్రెస్ పరిష్కరించకపోగా మరింత దిగజార్చి ప్రజలను అర్థాకలికి గురిచేసిందని స్పష్టీకరించారు. ఆహారసమస్య పరిష్కారానికి చేపట్టవలసిన ఏ ఒక్క తర్కను కాంగ్రెసు అమలుపరచలేక పోయిందనీ, కనీసం దేశంలోదాదాపు 9 కోట్ల ఎకరాలున్నజలమయ భూములను సైతం పేద ప్రజలకు ఎంచి ఆహారోత్పత్తికి కృషి చేయలేకపోగా సాగుచేసుకుంటున్న భూములకు సైతం పట్టాలివ్వ నిరాకరించటం దారుణమని ఆయన గర్జించారు. అమెరికానుండి ఆహారధాన్యాలు దిగుమతికి వేలాది కోట్ల రూపాయలను వెచ్చించిన కాంగ్రెసు ప్రభుత్వం నాగార్జున సాగర్ లాంటి ప్రాజెక్టులకు కావలసిన ధన సహాయాన్ని అందించకపోవటం దారుణమని ఆయన అన్నారు. అదేవిధంగా పారిశ్రామిక ఉత్పత్తివరిపోవడం, పరిశ్రమల మూసివేయటం రూపాయివిలువ తగ్గించటం ద్వారా ఎగుమతులు పడిపోవటం, కాంగ్రెసు ప్రభుత్వ దివాళాకోరు ఆర్థిక విధానాలను స్పష్టం చేస్తున్నవని ఆయన అన్నారు.

కాంగ్రెసు ప్రభుత్వం ఈ విస్తుపోతున్న పరిస్థితులను సమర్థవంతమైన ప్రత్యామ్నాయ ఎన్నికలలో కాంగ్రెసు పరాజయానికి కారణమని ఆయన స్పష్టంచేశారు. "దేశంలో కాంగ్రెసు ఒక్కటే ఎరిపారించగల పార్టీ అని కాంగ్రెసు నాయకులు డబ్బాకొట్టుకొంటారు కాని నేటి పరిస్థితి ఏమిటి? అనేక రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు ప్రజాహిత కార్యక్రమాలు అమలు జరపడంలో కాంగ్రెసు నాయకులకు గంగవెర్రులెత్తాయి. దానితో ఈ ప్రభుత్వాలను పడగొట్టేందుకు కేంద్ర కాంగ్రెసు వచ్చి దుర్మార్గపు కుట్రలకు పూనుకుంటున్నది" అని ఆయన హెచ్చరించారు "ఈ రోజు బెంగాల్‌లో జరుగుతున్న పోరాటం, ఒక్క బెంగాల్ ప్రజలపోరాటమే కాదు. అది యావద్భారత ప్రజలపోరాటం. పార్లమెంటరీ ప్రజాస్వామ్య రక్షణకు, కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వదాడుల కుట్రలకు వ్యతిరేకంగా జరిగిస్తున్న ప్రజాపోరాటం జరపటం ప్రజాతంత్ర వాదులందరి ప్రధాన కర్తవ్యమని శ్రీ యల్లయందారెడ్డి ఉద్గమించాడు.

లక్షలాది కార్మికులకు నిరుద్యోగం

ఆ తరువాత శ్రీ రాజగోపాలరావు ప్రసంగిస్తూ కాంగ్రెసు ప్రభుత్వహయాంలో ప్రజలు పడుతున్నకష్టాలను వివరించారు. ప్రణాళికల పేరిట చేసిన వాగ్దానాలు నేటి మూలమయ్యాయి చివరకు అర్థవంతమైన ప్రణాళికలకోసం దారితీసిన ప్రణాళికలన్నీ కాంగ్రెసు ప్రభుత్వాలకిరల కుట్రలు అరిగి స్పష్టం చేస్తున్నదని ఆయన వివరించారు. దేశాన్ని కాంగ్రెసు ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేసి ప్రజలవారలను మరింత పెంచింది. చివరకు పరిశ్రమలను మూతపెట్టడం ద్వారా మూడున్నర లక్షల కార్మికులను నిరుద్యోగానికి బలిగావించిందని ఆయన అన్నారు. నోట్ల ముద్రణం ద్వారా, ఎన్నులు పెంచడంద్వారా ధరలు చుక్కలంటాయని, తద్వారా పెట్టుబడిదారులకు, వర్తకులకు ఈ కాంగ్రెసు ప్రభుత్వం ఉపయోగం చేసిందని ఆయన వివరించారు. 75 గుత్త కుటుంబాల కబంధహస్తాల్లో దేశాన్ని కాంగ్రెసు ప్రభుత్వం నెట్టివేయటంవల్లనే జనరల్ ఎన్నికలలో ప్రజల కోర్కెలకు కాంగ్రెసు గుర్తుంచుకుంటుందని శ్రీ రాజగోపాలరావు వివరిస్తూ కేంద్ర కాంగ్రెసు ప్రభుత్వాన్ని కూలద్రోయటం నేటి కర్తవ్యమని ఉద్బోధించారు.

తరువాత శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గానికి, కాంగ్రెసేతర ప్రభుత్వాలకు మధ్యగల తారతమ్యాలను వివరించారు. ప్రభుత్వోద్యోగులకు కేంద్రంతోపాటు కడుపుభరత్యం ఇవ్వటానికి బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం మొండిగా నిరాకరిస్తూంటే కాంగ్రెసేతర ప్రభుత్వాలు వాటిని పెంచాయని, అదే విధంగా మన రాష్ట్రంలో నేడుతక్కువ రూపాయిన్నరయితే ప్రక్కనున్న మద్రాసు రాష్ట్రంలో రూపాయికి నేడున్నర నిత్యావసరాలు అందుతున్నాయని వంతివర్గం నష్టపోతుందని కాంగ్రెసు ప్రభుత్వానికి హెచ్చరించారు. ఉద్యోగులకు ఇవ్వవలసిన జీతాలను పెంచి పోషించడం కాంగ్రెసు ప్రభుత్వ విధానంగా ఉందని. వివరణకు ఆ పార్టీ నాయకులయిన దం. దేశాయ్, అన్నా అరోరాలాంటి పార్లమెంటు సభ్యులు సైతం ఈ దర్శనాలను వివరించారని ఆయన నోదాహరణంగా చెప్పారు. బెంగాల్‌లో నేడు కీలుబొమ్మ హోమ్ ప్రభుత్వం దాదాపు హంగామాలతో పూనుకొని 13 వేల మందిని జైళ్ళలో నిర్బంధించటం ఏరకం ప్రజాస్వామ్యమని ఆయన ప్రశ్నించారు. ఈదుర్మార్గదర్శనాలు స్వతంత్ర పార్టీ వత్తాసు పలకటం ఆ పార్టీ వర్గ స్వభావాన్ని స్పష్టం చేస్తున్నదని శ్రీ పిల్లలమర్రి వివరించారు.

శ్రీ దర్శకిషం ప్రసంగిస్తూ తెలంగాణాలో హైస్కూలు విద్యార్థుల ఏజీతను పెంచి విద్యార్థులను ఏ విధంగా ఇక్కట్టుపాలు చేసింది వివరించారు. పోలీసు జులుం కాంగ్రెసు పార్టీ విధానంగా వుందనీ, ఇదివరకెన్నడూ లేనంతగా ఈ బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం పాలించటం సాధ్యంకానిది అయిన హెచ్చరించారు. అప్రతిష్ఠాలయిన పద్యనిషేధ చట్టాన్ని రద్దుచేయటంద్వారా అనేక కోట్ల ఆదాయం రాగలదని, కాని అట్టి చర్యలు తీసుకోకుండా ఏజీతం, పన్నులు పెంచటం ద్వారా ఈ ప్రభుత్వం ఆదాయం రాబట్టుకునేందుకు ప్రయత్నించటం తగదని ఆయన అన్నారు.

ఆ దారవరి ప్రసంగిస్తూ 20 సంవత్సరాల కాంగ్రెసు పాలన అనంతరం దేశంలో అనేక సంక్షోభం ఏర్పడింది. చివరకు డాక్టర్లు, ఇంజనీర్లు సైతం నిరుద్యోగరాక్షసికి బలి కావటం ఘోరమని అన్నారు. ఈ ఆర్థిక సంక్షోభంనుండి బయటపడాలన్నా, పార్లమెంటరీ ప్రజాస్వామిక వ్యవస్థను కాపాడాలన్నా దేశంలో జాతీయశక్తులు, ప్రజాతంత్రశక్తులు సమైక్యమై బలోపేతమైన ప్రజాపోరాటాలను సాగించటం ఒక్కటే మార్గమని ఆయన హెచ్చరించారు. కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెసుకు తోకగా తయారయిందని గతంలో పార్టీని చీల్చిన మార్క్సిస్టుపార్టీ ఇప్పటికైనా తన తప్పు అవగాహనను మార్చుకోవాలని ఆయన విజ్ఞప్తిచేస్తూ కాంగ్రెసుకువ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీ ఏ విధంగా ముందుండి పోరాటాలు జరుపుతున్నదో ఆయన వివరించారు. చైనా పోర్పులంతో పార్టీని చీల్చిన మార్క్సిస్టు పార్టీలో నేడు తలెత్తిన ముఠతగాళ్ళ సంక్షోభంలోకి నెట్టిందని ఇప్పటికైనా ఐక్యకార్యాచరణకు కలసిరావలసిందిగా మార్క్సిస్టుపార్టీకి శ్రీ దారవరి విజ్ఞప్తి చేశారు.

సభానంతరం వక్కలగడ్డ యువజన సాంస్కృతికసంఘంవారిచే ప్రసిద్ధిచెందిన వద్దయ్య నాటకం ప్రదర్శించబడింది.

కాంగ్రెస్ ధర్మశాల

హైదరాబాద్ జనవరి 9

కాంగ్రెసును 'ధర్మశాల'గా చేయవద్దని సంజీవ్ కాంగ్రెస్ సభ్యులు నేడు ఆగ్రహాయతలను కోరారు.

విషయ నిర్ణయ సభలో రాజకీయ తీర్మానంపై శ్రీమతి నీలాదేవి ప్రసంగిస్తూ కాంగ్రెస్ నేడు ధర్మశాల అయిందనీ, యదేచ్ఛగా పార్టీలోకి రావడం పోవడం జరుగుతున్నదన్నారు.

సభ్యులు ఒక రోజు పార్టీనుండి వెళ్లిపోతున్నారు. తిరిగి మరునటి రోజు చేరుతున్నారు దీనిని అనుమతిందరాదు అని ఆమె అన్నారు.

ఏలూరులో ఇస్కస్ సర్వసభ్య సమావేశం

గుంటూరు మహాసభకు ప్రతినిధులఎన్నిక

ఏలూరు, జనవరి 7

ఏలూరు పట్టణ భారత - సోవియట్ సాంస్కృతిక సంఘ సర్వసభ్య సమావేశం కోరేటిపేంటల్ ప్యాంకు జూలిపీ హాలులో డాక్టర్ వి.వి.జి తిలక్ అధ్యక్షతన జరిగింది.

సమావేశ ప్రారంభమున పట్టణంలో భారత సోవియట్ సాంస్కృతికసంఘంస్థాపించడానికి అత్యంత శ్రద్ధతోనున్న, ఆంధ్రజీవి శ్రీమతి విమలాదేవి సంస్మరించుకూ, తెలంగాణ మిషాలు మోసాన్నిపాటించి అమరుడైన శ్రద్ధాంజలి సమర్పించారు. పట్టణసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. హెచ్. వి. సోమయాజులు (అడ్వకేట్) వార్షిక నివేదికను సమావేశానికి అందించుకూ భారత-సోవియట్ సాంస్కృతికసంఘ కార్యకలాపాలను ఒక్క పట్టణంలోనే పరిమితం చేయక గ్రామాల్లోకి తీసుకొని వెళ్ళవలసిన అగత్య ముందని అందుకు తగిన కార్యక్రమాన్ని రూపొందించాలని తెలియజేశారు.

సహకార్యదర్శి డా॥ వి. వి. జి. తిలక్ మాట్లాడుతూ, పట్టణ ఇస్కస్ అధ్యక్షుడు కవిసం ఎత్తిమాయ నెలల కొకసారైనా రాష్ట్రము, సాహిత్యము తదితర విషయాలపై గోష్ఠులు, అధ్యయన తరగతులు నిర్వహించడం, ప్రత్యేకించి విద్యార్థుల విజ్ఞానానికి కృషిచేస్తూ ఈ ఉద్యమ కార్యక్రమాన్ని నడపాలని అన్నారు.

సమావేశంలో ఇస్కస్ కార్యక్రమాన్ని పటిష్టవంతంగా నడుపుటకు వలు సూచనలు అందజేయడంతోపాటు రక్షణ బాధ్యతను నేర్చుకోవాలనే ఆకాంక్షను వ్యక్తంచేశారు.

నూతన సంవత్సరానికి కార్యవర్గ ఎన్నికలు జరిగినాయి. అధ్యక్షులు డా॥ వి. వి. జి తిలక్. ఉపాధ్యక్షులు డా॥ వి. వరాప్రసాదరావు శ్రీ కొండముడి శ్రీనివాసచంద్రమౌళి. ప్రధాన కార్యదర్శి శ్రీ పి. హెచ్. వి. సోమయాజులు సహాయ కార్యదర్శులు శ్రీయుతులు గోడా సత్యనారాయణమూర్తి, రామిశెట్టి వెంకటేశ్వరరావు మరి 9 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు.

ఆ తరువాత సమావేశంలో జనవరి 28, 29, 30 తేదీల్లో గుంటూరులో జరుగు అఖిల భారత - సోవియట్ సాంస్కృతిక సంఘ మహాసభకు ప్రతినిధులను ఎన్నుకొన్నారు. (వి. వి.)

పత్రికలు

కొత్తాలపర్రులో దేవుని పేరుతో దేవాలయ భూముల దోపిడి

ఆర్యా!

మన గోదావరి జిల్లా తణుకు తాలూకా కొత్తాలపర్రు గ్రామంలోని శ్రీ కేశవస్వామి దేవస్థానమునకు 70 యకరములపల్లపుభూమికలదు. ఆలయ నిర్వహణను ఎల్లప్పుడూ స్థానిక శాసన సభ్యుడు శ్రీ జ్వాలా లక్ష్మయ్య బందువులు, వారి అనుయాయులు నిర్వహిస్తూ యున్నారు.

ఈ దేవాలయ నిర్వహణ కొంతకాలం కొత్తాలపర్రు వాస్తవ్యులు శ్రీ ఆకుల పద్దయ్య నాయుడుగారు చేసియున్నారు. వీరికాలంలో దేవాలయ ఆదాయం హారతి కర్పూరంవరకే హరించి పోవుట తప్ప దేవాలయం ఎంత మాత్రం అభివృద్ధిచెందిన యుండలేదు. వీరి నిర్వహణలో దేవాలయ భూముల తాలూకా రైతులవద్దనుండి వసూలు చేసిన సొమ్ములను ఎన్నడూ రసీదులు యివ్వని కారణంచేత అమాయకులైన రైతాంగం వారికున్న కొద్దిపాటి దర స్థిరాస్తులను కోల్పోయి నిలువ నీడయినా లేక గ్రామములు వదలి పోవుట జరిగింది. గ్రామస్థులు దేవాలయ నిర్వహణలో జరుగుతున్న లోపాలను ఎవరిస్తూ పై అధికారులకు విజ్ఞప్తులు, మహజరు ద్వారా తెలియపర్చిన పిదప వీరి పై ఎక్కువ సంఖ్యలో కొన్ని వేల రూపాయలు అప్పుతీసుకుని తేరపని. కాని పై అధికారుల ప్రాబల్యము పొంది ఈ మొత్తం డబ్బు దేవస్థానమునకు చెల్లించకుండా మాఫీ చేయుట జరిగింది. వీరి నిర్వహణలో వీరిపై ఉన్న అనేక ఆరోపణల సందర్భంలో నల్లిపు గోదావరిజిల్లా కోర్టువారు వీరి జీవిత పర్యంతం దేవాలయ నిర్వాహకులుగా అనర్హులని తీర్పు యిచ్చియున్నారు.

మరియూ, శ్రీ జ్వాలా లక్ష్మయ్యగారి స్వయానా బావమరిది శ్రీ గంధం వెంకట్రాయుడు ఈ ఆలయం తాలూకా 15 యకరముల భూమిని సుమారు 20 సంవత్సరంనుండి యకరం 18 కి బదులు మొదట 9 బస్తాలు తక్కువ మిక్తా చెల్లించి అనుభవించుచున్నాడు. ఇందు కొంతభూమిలో వాణిజ్యపు పంటలు, మరికొంతభూమి ప్రతిసంవత్సరం దాళ్వాగాను చేయుచున్నాడు.

1965 సంవత్సరంలో ఈ దేవాలయ ట్రస్టీ బోర్డు ఎన్నికలలో సదరు గంధం వెంకట్రాయుడు ఏకైక వృత్తుడు, ఉన్నదికుటుంబ వారసులు అయిన శ్రీ గంధం వీరరాఘవులు దేవస్థానంలో ఒక ట్రస్టీగా నియమించ బడుటకు నామినేషను దాఖలు చేసియున్నారు. సదరు దేవాలయ భూములసాగుకొరకు పంట బోదెలకు సంబంధించిన రైతుల నామినేషన్లు వేయరాదనీనీ, అట్లువేసిన నామినేషన్లు చెల్లరనీనీ నామినేషన్లు తీసుకునే సందర్భంలో దేవాలయ ఇన్స్పెక్టరు తప్పుచేయుచున్నాడు. అట్టి పరిస్థితులలో 20 సంవత్సరములనుండి గ్రామంలో బహిరంగ వేలం జరుపకుండా దేవుని భూములకు వారసులైన సదరు దేవస్థానం భూములు సాగుచేసుకొని అనుభవించుచున్న సదరు గంధం వెంకట్రాయుడు పుత్రు

రేడియో

శుక్రవారం జనవరి 12
శక 1889 ★ సంవ్ 23

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6.00 వందేమాతరం. సుప్రభాతం, ప్రసారవిశేషాలు: 6.10 భక్తిరంజని: 6.40 అం. వా: 6.45 సూక్తిముక్తావళి. 6.50 బజారుధరలు: 6.55 విరామ సంగీతం: 7.00 తె. వా: 7.15 గాంధీ మార్గము: 7.40 గ్రామీణ: 8.00 అం. వా: 8.15 హిం: వా: 8.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 పదిహారాణీ: 1.30 అం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6.55 స్థానిక ప్రకటనలు: 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 లలిత సంగీతం: 6.30 చిత్రతరంగిణి - ఫిల్మ్ సంగీతం: 6.45 వెలుగుబాట: 7.00 తె. వా: 7.15 పంట సేమలు: 7.45 క్రాంతి పథం - రూపకం: 8.00 సాహిత్యసంధిని. 8.30 గ్రామీణ: 9.00 అం. వా: 9.15 ధీర సుంది రిలే: 9.30 హై. రిలే: 10.30 అం. వా: 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

406.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.30 వందేమాతరం. మంగళ హ్యని. కార్యక్రమవివరణ: 6.40 అం. వా: 6.45 భక్తిరంజని: 7.00 తె. వా: 7.15 గాంధీ మార్గము: 7.40 విరామ సంగీతం: 7.45 సూక్తిముక్తావళి: 7.50 బజారుధరలు: 8.00 అం. వా: 8.15 హిం. వా: 8.30 వాతావరణసూచన - ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమము: 1.00 పి. రిలే. 1.30 అం. వా: 1.40 చిత్రగీతము: 1.50 తె. వా. 2.00 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6.55 స్థానిక ప్రకటనలు: 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 లలిత సంగీతం: 6.30 చిత్రతరంగిణి - ఫిల్మ్ సంగీతం: 6.45 వెలుగుబాట: 7.00 తె. వా: 7.15 పంట సేమలు: 7.45 క్రాంతి పథం - రూపకం: 8.00 సాహిత్యసంధిని. 8.30 గ్రామీణ: 9.00 అం. వా: 9.15 ధీర సుంది రిలే: 9.30 హై. రిలే: 10.30 అం. వా: 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై)

సాయం 5.55 నుండి రాత్రి 10.40 వరకు శనివారములు మాత్రం

సాయం 5.55 నుండి రా: 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సాయం 5.55 నుండి రా: 10.40 వరకు

హైదరాబాద్ - (బి)

283 మీ (1060 కిలో సై.)

మధ్యాహ్నం: 2.00 మోహనాయ కుర్తీకర్: 2.10 ఉ. వా: 2.20 సుగం సంగీత్: 2.30 వి. ఆర్. అత్వాలే - హయాల్: 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి: 8.00 పాశ్చాత్య సంగీతం 8.30 జె. ఎమ్. డామింగో - వయోలిన్: 8.15 వి. ఆర్. అత్వాలే - హయాల్: 8.45 జాన పద గేయాలు: 9.00 తమాషా - రూపకము 2 వ భాగము: 9.15 ఉ. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమము: 10.00 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మి. (1420 కిలో సై.)

ఉదయం: 8.57 వందేమాతరం, మంగళ ధ్వని: 7.00 తె. వా: 7.15 అంజలి గీతం: 7.30 ఇళైకోవై: 8.00 అం. వా: 8.15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్య సంగీతం: 1.30 అం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.01 విరామసంగీతం: 2.10 పాఠశాలకు (తమిళం): 2.40 పాఠశాలకు - శతక వాఙ్మయము - వేమన శతకము - ప్రసంగం: 3.00 ప్రసార సమాప్తి.

(211.3 మీ (1420 కిలోసై)

సాయం 5.30 నుండి 8.05 వరకు 60.98 మీటర్లపై గూడా

సాయంత్రము 5.30 పాశ్చాత్యసంగీతం: 6.00 అం. వా: 6.05 ప్రాంతీయకొయిడ్ గళ్ 6.30 భక్తిగీతాలు: 7.00 తె. వా: 7.15 వంగీత మంజరి: 7.30 గీతమాలిక: 8.00 గ్రాంథం: 8.30 ఈ మాసపుపాట: 8.45 బాయిద్య సంగీతం: 9.00 అం. వా: 9.15 ధీరిసుంచి రిలే: 9.30 ఆంగ్లం ముగ: 10.30 అం. వా: 10.35 వాతావరణ సూచన - జన గణ మన - సమాప్తి.

ఆళ్ళగడ్డలో స్టాంపుల కొరత

ఆళ్ళగడ్డ. జనవరి 9

కర్నూలు జిల్లా ఆళ్ళగడ్డ సబ్ రిజిస్ట్రార్ జనరల్ స్టాంపులు స్టాకు లేవు. వాటిని తెప్పించమని వెండర్స్ సబ్ రిజిస్ట్రారు అధికారులకు కోరినప్పటికీ వినుపించుకోవడం లేదని తెలుస్తుంది. వరితంగా సబ్ రిజిస్ట్రారు అధికారులు వచ్చిన ప్రజలు స్టాంపులు లేక నానా యిబ్బందులకు గురికావటం జరుగుతుంది.

కావున వెంటనే జనరల్ స్టాంపులను ఆళ్ళగడ్డకు సప్లయి చేయాలని కోరుతున్నాము.

దానాంగ్ లో 162 మంది పౌరుల అరెస్టు

అమెరికా వ్యతిరేకులన్న ఆరోపణతో

దానాంగ్ (సైగాన్). జనవరి 9

స్థానిక వ్యవసాయ దారుల మార్కెట్‌లో నిన్న చెలరేగిన, అమెరికా వ్యతిరేక ఘటనల సందర్భంగా 162 మంది రైతులను అరెస్టు చేశారు

మార్కెట్ స్థలంలో వందలాది ప్రదర్శకులు అమెరికా వ్యతిరేక, దక్షిణ వియత్నాం కీలుబొమ్మ ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు జరిపినట్లు ధృవీకరించబడిందని పోలీసులు చెప్పారు.

ప్రదర్శకుల్లో అత్యధికులు వృద్ధ మహిళలని, బాలురు, యువకులు, వృద్ధులు పున్నారని, యువకులెవరూ పాల్గొనలేదని తెలిపారు.

అరెస్టు చేసినవారిలో నగరంచుట్టూ నగర హద్దుల్లో బస్సులను ఆపి పోలీసులు కుక్కలీలోకి తీసుకున్నారు. ప్రదర్శన కారకులు నగరంలోనికి వచ్చినట్లారని అధికారులు ఆరోపించారు.

వివరం ప్రకారం జరిగిన ఈ ప్రదర్శనపై పిస్కిన్‌లు, బోదులు ప్రయోగం వుందని వారు ఆరోపించారు.

మార్కెట్‌లో మహిళలు అమెరికాకు వ్యతిరేకంగా మాటాడుటం ప్రారంభించుటతోనే పోలీసులు అరెస్టు చేశారు.

దక్షిణ వియత్నాంలో పెద్దరేవుపట్టణమైన దానాంగ్‌లో పెద్ద ఎత్తు అమెరికా సైనిక స్థావరాలున్నాయి.

నెల్లూరు ఇన్సూరెన్స్ సర్వసభ్య సమావేశం

గుంటూరు మహాసభకు ప్రతినిధుల ఎన్నిక

నెల్లూరు. జనవరి 9

గుంటూరులో నెలాఖరున జరుగనున్న భారత సోషియలిస్ట్ సాంస్కృతిక సమితి అఖిల భారత సమావేశానికి హాజరయ్యే ప్రతినిధులను ఎన్నుకోవడానికై మొన్న ఇక్కడ ఇన్సూరెన్స్ సర్వసభ్య సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి భారత సోషియలిస్ట్ సాంస్కృతిక సమితి ఆంధ్ర ప్రదేశ్ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామకోటేశ్వరరావు ప్రత్యేకంగా హాజరైనారు.

సమావేశానికి ప్రముఖ న్యాయవాది శ్రీ వి. ఆనంద రామయ్య అధ్యక్షత వహించారు. తొలుత స్థానిక ఇన్సూరెన్స్ శాఖ కార్యకర్త శ్రీ వి. వి. వరలక్ష్మి కార్యకలాపాలను వివరించారు. ఇటీవల సోషియలిస్ట్ విప్లవ 50 వ వార్షికోత్సవాల సందర్భంగా సోషియలిస్ట్ కౌన్సిల్ జనరల్ కౌన్సెలర్ వచ్చినపుడు ఇన్సూరెన్స్ హాలులోనికి ఆ కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహించడము ఇంకా అనేక సందర్భాలలో ఈ శాఖ నిర్వహించిన కార్యక్రమాలను తెలియపరచారు.

తర్వాత శ్రీ రామకోటేశ్వరరావు గుంటూరు మహాసభ ప్రాధాన్యతను గురించి వివరించారు. ఇంతవరకు అమోఘనమంగా జరిపిన ఏర్పాట్లను గురించి విశేష ప్రతినిధులు అగడాన వివరాలను గురించి తెలియపరిచారు. ప్రతినిధులను ఎన్నుకునే అర్హతను వివరించారు. సభ్యులు ఉత్సాహంగా చర్చలలో పాల్గొన్నారు. ఆ తర్వాత 11 మంది ప్రతినిధులను, 6 గురు సౌహార్ద ప్రతినిధులను ఎన్నుకున్నారు. ప్రతినిధులుగా శ్రీయుతులు శ్రీ వి. గోపాలరావు, వి. వి. వరలం, ఎస్. వి. శర్మ, కె. వి. కృష్ణయ్య, అరిగల సుబ్బారాయయ్య, ఆనంతరామయ్య, సి. వి. సుబ్బరామయ్య, కె. పుచ్చయ్య రావు, దరిశెట్టి శ్రీనివాసులు, కె. సుబ్రహ్మణ్యం, ఈశ్వరయ్య, సౌహార్ద ప్రతినిధులుగా శ్రీ యుతులు ఎం. రామచంద్రయ్య, ఎ. ఈశ్వరరెడ్డి, ఎన్. శ్రీనివాస్, కె. వి. కృష్ణమూర్తి, బి. ముక్కంటి, వేదాచలం ఎన్నికైనారు. సౌహార్ద ప్రతినిధులుగా ఇంకెవరైనా వెళ్ళదలిచితే వారికూడా అవకాశం వుంటుందని తెలియజేశారు.

ఈ శాఖ సమావేశం జరిపి, గుంటూరు మహాసభకు ప్రతినిధులను ఎన్నుకొని ఎంపిచేయడంలో ఇన్సూరెన్స్ జాతీయ కౌన్సిల్‌నుండి స్థానికశాఖ కార్యకర్త శ్రీ వి. ఎ. వరలక్ష్మి వచ్చిన సర్క్యులర్ ననుసరించి ఈ సమావేశం జరపడం. దానికి శ్రీ రామకోటేశ్వరరావుగారు హాజరవడం జరిగింది.

జిల్లాలో కొన్నిచోట్ల ఇన్సూరెన్స్ కార్యాలయాలు, వాటి ప్రతినిధులు కూడా ఈ సమావేశానికి హాజరై శ్రీ రామకోటేశ్వరరావుగారితో చర్చించారు.

చినబీరవల్లిలో కమ్యూనిస్టుపార్టీ బహిరంగసభ

మధిర, జనవరి 9

ఖమ్మంజిల్లా, మధిర తాలూకా చినబీరవల్లి గ్రామంలో శ్రీ మన్నెం జానకిరామయ్య అధ్యక్షతన యీ నెల 5 వ తేదీన బహిరంగ సభ జరిగింది. సభకు ముందుగా గ్రామ వీధుల్లో యర్రజండాలతో ఊరేగింపు జరిగింది.

దేశంలో రాజకీయ పరిస్థితిపైన మార్క్సిస్టులు అవలంబించే పార్టీ విధివిధానాల పైన, బందరుభూముల ఎండుకం విధానం పైన, అరికి కష్టిస్తుంది కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ యుతులు చుండూరు నర్సింహారావు, నల్లమోతుసుబ్బయ్య, జి. రామదాసు, రాళ్ళ జానకిరామయ్య, వానిరెడ్డి వెంకటపతిగారలు ప్రసంగించారు.

మధిర తాలూకా కమ్యూనిస్టు సమితి నిర్ణయాలు

పెనబీరవల్లిలో

మధిర, జనవరి 9

ఖమ్మంజిల్లా మధిర తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం యీ నెల 5 వ. తేదీన పెనబీరవల్లి గ్రామంలో (శ్రీ యలమంచి విశ్వరావు అధ్యక్షతన జరిగింది. తాలూకా పార్టీ నిర్మాణాన్ని పటిష్టంచేయడం కార్యక్రమాన్ని పూర్తిచేయాలని వివిధ ప్రాంతాల కార్యకర్తలు వ్యక్తిగత బాధ్యతలు తీసుకున్నారు.

నిధి వసూళ్ళ కార్యక్రమం

ఈ నెల 10 వ తేదీ నుండి దశాబ్దాల ఐయిదవ వార్షికోత్సవ నిధి వసూళ్ళ సాగించాలని ముఖ్యంగా శ్రీయుతులు నల్లమోతుసుబ్బయ్య, తమ్మారపు గోవిందు, రావిళ్ళ జానకిరామయ్య, వానిరెడ్డి వెంకటపతి, జి. రామదాసు, చుండూరు నర్సింహారావుగారలు ఒకే దళంగా బయలుదేరి తాలూకాలో నిధి వసూళ్ళ పూర్తిచేయాలని అదే కార్యక్రమంలో పూనుకొని నిర్ణయం తీసుకున్నారు.

రాజకీయ బాధితుల అరెస్టు

ఈ తాలూకాలో బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో నీళ్ళకొరకు ఉపయోగకరమైన 33 యకరాల బంజరు భూమిని ఆ గ్రామస్థులు ఆక్రమించి స్వాధీనం కలిగివున్నారు. ఈ భూమి ముప్పుడుమాదే గనుక ప్రభుత్వానికి కాలువ అవసరాలు క్రింద సుమారు వందల దుష్ట్రిదిగులకు కాంగ్రెసువారు రాజకీయ బాధితుల స్వహస్తంతో నష్టపరిచెట్లు నరికించి ఆ భూమిని కాజేయాలని తలపెడ్డారు. యీ విషయం తెలిసిన గ్రామ ప్రజలు చాలా ఆందోళన చెందుతున్నారు.

ఈ భూమిని ఆ గ్రామ పేద ప్రజలకు పంచి పట్టాలు యివ్వాలని అలాగాకుండా రాజకీయ బాధితులకు కట్టబెట్టే ప్రయత్నమే చేసినట్లయితే తీవ్రతరమైన సమరము గలదని ప్రభుత్వాన్ని హెచ్చరికచేస్తూ అవసరమైతే సత్యాగ్రహానికి కూడా తలపడుతామని సమితి తీర్మానించింది.

అలాగే మధువల్లి గ్రామంలో నివసిస్తున్న 45 ఇటుంబాల కుమ్మరివారు అద్దెకున్న రెండున్నర యకరాల ప్రభుత్వ భూమిలో మట్టి త్రవ్వకాలు కొనసాగిస్తూ జీవిస్తున్నారు. వీరు దీని నాధారంతో చుట్టుపట్ల గ్రామాల వారికికూడా కుండలు సప్లయి చేస్తూ వున్నారు. ఆ గ్రామంలో కుండలు చేయడానికి పనికిరానట్టి మట్టి యీ భూమిలో తప్ప మరొక చోటలేదు.

యీ భూమిని కాజేయాలని మధిర కాపురస్తులు శ్రీ మహంకాళి పుల్లారావు అనే భూస్వామి, పెద్దుండేదాన గడకే ఏండ్లుగా ప్రయత్నంచేస్తూ కుమ్మరివారిని నానాబాధల పాల్జేస్తున్నారు. అయినప్పటికీ కుమ్మరివారు ధైర్యంగా పోరాడుతూ తమవృత్తిని కొనసాగిస్తున్నారు. సదరు భూస్వామి స్థానికాధికారులను కొనగలిగినట్లయితే పేదవారిని ఇబ్బందులకు గురిచేయగలడని ప్రయత్నిస్తున్నట్లుగా తెలుస్తున్నది.

యీ భూమి లేకుండాపోతే 45 ఇటుంబాల వారు పస్తులుండవలసి వస్తుంది. కనుక ప్రభుత్వం తమ వృత్తిని పోగొట్టకుండా కుండల నిర్మాణానికి అవకాశం కలిగించి, నష్టపరిహారం ఇప్పించి, ప్రభుత్వ భూమిని కుమ్మరివారికి యివ్వవలసిందిగా కోరుతూ తీర్మానించారు.

కొల్లేరు బంజర్లను బీదలకు పంచాలి; ఏలూరు తాలూకా కమ్యూనిస్టు పార్టీ మహాసభ డిమాండ్

ఏలూరు. జనవరి 9

కొల్లేరు బంజర్లు బీదలకు పంచి 5 ఎకరాల చొప్పున పట్టాలివ్వాలని, ప్రతి 20 మంది సభ్యులకు జాయింటు పార్మింగు సొసైటీలు పెట్టి పరపతి సౌకర్యాలు కల్పించాలని పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

ఏలూరు తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభ శ్రీ బూర్లు వెంకన్న అధ్యక్షతన 21.12.67 వ తేదీన దెందులూరు గ్రామంలో జరిగినది. ఆమోదించిన తీర్మానములేవి ఏలాగనగా, గవర్నరుకు జోహార్లర్పిస్తూ వారి గౌరవార్థం 2 నిమిషాలు మౌనంగా లేచి నిలబడ్డారు.

జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి యం. వి. యస్. కన్నర్తి నేటి రాజకీయ పరిస్థితులపై వివరంగా రిపోర్టు యిచ్చారు. తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ నేతల పోతరాజు గత మహాసభ నుండి నేటివరకు కమ్యూనిస్టుసమితి జరిపిన కార్యకలాపాలపై నివేదిక ఇచ్చారు. ప్రతినిధుల చర్చించి కార్యదర్శి నివేదికను ఏకగ్రీవంగా ఆమోదించారు.

తర్వాత నూతన సమితిని 21 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 7 గురితో కార్యవర్గం ఎన్నికయింది. తాలూకా సమితి కార్యదర్శిగా శ్రీ నేతల పోతరాజు, సహాయ కార్యదర్శులుగా శ్రీ పులవర్తి విజయరావు, బొప్పిడి పాపారావు. అప్పారావుగార్లను ఎన్నుకున్నారు. జిల్లా మహాసభకు 20 మంది డెలిగేట్లను ఎన్నుకున్నారు.

తీర్మానాలు

హైదరాబాద్ మారిచయమను తాలూకా నుండి 50 మంది ప్రతినిధులను పంపుటకు 10 వేలు సంతరాలు పేరించుటకు, 3 వేలు సభ్యత్వం చేర్పించుటకు తీర్మానించారు.

మూతనంగా తయారుచేసిన అధికరణలను ప్రచురించాలని, సంఘటితం అవసరమని గుర్తు చెప్పుటలోని చేరిన సభ్యులను 512 జి. వో. ప్రకారం ఏకమొత్తం సొసైటీలకు ఇచ్చుటలు జి. వో. ను ప్రభుత్వం అమలు జరుపాలని, కనీసవేతనం రు 3 లు గా నిర్ణయించాలని తీర్మానించారు.

బహిరంగసభ

రాత్రి 8 గంటలకు శ్రీ వంగవీటి కృష్ణారావుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. సభలో జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి యం. వి. యస్. కన్నర్తి, కార్యదర్శివర్గ సభ్యులు అప్పలూరి సర్వేశ్వరరావు ఉపన్యసించారు.

తాలూకా పార్టీ మహాసభ నిర్ణయాలను తాలూకా కార్యదర్శి నేతల పోతరాజు వివరించారు. ఉపన్యాసం అనంతరం కనకరావు దళం పాటలు పాడి జనరంజకం చేశారు.

మోటూరు కార్మికుల్ని మోసంచేయ బూనినది

బాలాజీదాసే

ప్రదేశ్ మోటారు కార్మిక ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ జోశ్యభట్ల వివరణ

విజయవాడ, జనవరి 10

శ్రీ బాలాజీదాస్ 7.1.68 జనవరి ప్రకటన తన్నుకు దడకంతో కూడుకునివుంది. తాను సంధాయిక్ చెప్పుకోవలసిన విషయాలను తప్పుపట్టడానికి యితరులపై ఆరోపణలు వేస్తున్నారు. ప్రధాన కార్యదర్శి కి తెలియకుండా మహాసభ 1966 అక్టోబరు 31 న రాజమండ్రిలో జరుగుచుండగా జనవరిలో మాత్రం ప్రకటించేహక్కుయిచ్చి ఎవరిచ్చారు? ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శితో సమితి తంలేకుండా వర్కింగ్ చర్చుతైనాని బాలాజీదాస్ యీ విధంగా ప్రవర్తించడం హాస్యాస్పదం కాదా? దానికి నేను ఆక్షేపణ తెలపలేదా?

అనంతరం 1967 మే నెల 14 వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు కోటిపల్లిలో మహాసభ జరుగుచుండగా, ప్రధాన కార్యదర్శికి తెలియకుండా తిరిగి ఎలా నిర్ణయించారు? తిరిగి జూన్ 8 న రాష్ట్ర ప్రతినిధుల సభ జరుగుచుండగా కనుక్రాలు ఎలా వచ్చాయి? ఇవన్నీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శికి సంబంధం లేకుండా చేసే అధికారం యీ దానునికి ఎవరిచ్చారో?

1967 డిసెంబరు 14, 15 తేదీలలో ఎ.ఐ.టి.యు.సి. వర్కింగ్ కమిటీ మీటింగ్ సందర్భంలో దానుగారు వాకౌట్ చేసి వచ్చిలేండాపోవుటంతో మాయిటికి రెండు పార్టీలవ్వడ్డ. నేను మీటింగులో వుండి వారికిముందేవచ్చి దొరకకపోతే నేరుగా అవుతుందో తెలియక వాయిదాలోయిచ్చిన కాగితాలలో, 1967 అక్టోబరు నెలాఖరుగా కార్యక్రమం ఏర్పడకపోతే, తానేసమ్మతిస్తానని వెంకటరెడ్డివంతకంతో ఉత్తరంవ్రాసి అడిగినందుకే అందింది. దానికి నాయుమి నాయాలో వారికైనా అర్థమయినట్లేనా? తెలియదు. దీనిఆధారంగా దీనిని 28.12.67 తేదీనాడు తర్వాత 31.12.67 న తానుచేసింది. దానిలో 8.1.68 న జరిపే ఫెడరేషన్ కార్యవర్గ సమావేశమనే పేరుతో పిలవబడినా ఇదేతరంగా. ఈ ఉత్తరం తేదీ వేయకుండా. కోటేశ్వర్రావు. వగైరా తుమ్మపుడుసూచనలు ఈ ఉత్తరంఅంతగానే యిచ్చేవన్నారని చేయవద్దని నేనువారికి కాదు వారానుకూడా.

ఎలాగైనా తేదీలో నన్నాయి ప్రధాన కార్యదర్శిసంప్రదించకుండా సోదేశ లేకుండా కూడా నిర్ణయించి ప్రకటనలు చేయుటానికి కార్యవర్గ సమ్మతైనా కాని బాలాజీ దాసు అధికారముండదు. ప్రధానకార్యదర్శికి ఎలా సభ ఏర్పాట్లు చేయడానికి అధికారంలేదని ఎంతవినయంగా సోగసుకుండగోయుచున్నాను.

అందువల్ల ఉత్తరచేయబడినదని బాలాజీదాసే అనే విషయం, ప్రదేశ్‌లోని మోటారు కార్మికులందరూ తెలిసినదే అర్థంచేసుకోగలరు అదే విధంగా రాజమండ్రిలో వీరు ఏర్పరిచిన సమావేశం ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం ఎన్నికలు కావాలని.

మమ్మల్ని ప్రజలు తమ వృత్తులు పోగొట్టుకొంటుంటేగాక కుండలు నష్టములేక అనేక మంది ప్రజలు బాధపడాల్సివస్తున్నది. కావున ప్రభుత్వం యీ భూమిని ఆ గ్రామ కుమ్మరి వృత్తిదారులకు కేటాయించాలని కోరుతూ తీర్మానించారు.

పేద ప్రజలకు యీ భూమిని పంచిపెట్టి వారిని కమ్యూనిస్టుపార్టీ అండగా వుంటాయని. అవసరమైతే సత్యాగ్రహ పోరాటాన్ని నడపాలని తీర్మానించారు.

కూలిదండు జైత్రయాత్ర

మార్కాపురం తాలూకాలో

మార్కాపురం. జనవరి 9

కర్నూలుజిల్లా మార్కాపురం తాలూకా కూలీదండు కార్యక్రమం యీ నెల 4 వ తేదీన అత్యంత వుత్సాహముతో జరిగినట్లు శ్రీ పూల సుబ్బయ్య మార్కాపురం తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ రావులచెంచయ్య తాలూకా సమితి సభ్యుడు, శ్రీ కనకర్లపూడి నారాయణ, శ్రీనివాసాచార్యులు. తదితరుల నాయకత్వాన ప్రారంభమయింది.

నల్లగుంట్ల

4 వ తేదీ ఉదయము 8 వెల్లటికి 70 మంది గ్రామ ప్రజలందరు వుత్సాహంగా కూలీదండు కార్యక్రమములో పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో 10 మంది వ్యవసాయ కార్మికులు కూడా పాల్గొన్నారు. మధ్యాహ్నం యోగోదర్లోనికి చేరుకున్నది. యోగోదర్లో నల్లగ్రామం ప్రజలు అత్యంత వుత్సాహంతో కూలీదండుకు స్వాగతము చెప్పారు. యోగోదర్లోనే సందర్శించి పైన ప్రదేశములు తదితరులు భోజనం యేర్పాట్లు చేశారు. తరువాత వారే కొత్తపల్లెవరకు వచ్చి వీడ్కోలు యిచ్చారు. తరువాత పుంజనూరిన్లో గ్రామ ప్రజలు అత్యంత ఉత్సాహంతో, కోలాహలంగా కూలీదండుకు స్వాగతమిచ్చారు. ఆ రోజు రాత్రికి యడవల్లి చేరారు.

5 వ తేదీన యడవల్లి అత్యంత వుత్సాహంతో కూలీదండు కార్యక్రమం ప్రారంభమయింది. తరువాత కడవరాజుపల్లి, మీదుగా పసలపుడి హరిజన క్రిస్మస్ వారలు చేరేవరకు మితిమీరిన ఆనందముతో పాలెంలోని ప్రజలు తప్పెట్లతో కూలీదండుకు వాగ్దానాన్నారు. తరువాత దండు పెదముప్పుడు గ్రామంగుండా తిమ్మాపురం చేరేవరకు తిమ్మాపురం గ్రామం ప్రజలందరూ కూలీదండుకు స్వాగతం చెప్పారు. భోజన వగైరా సదుపాయాలు చేసి, అత్యంత వుత్సాహముతో కూలీదండుకు పాల్గొన్నారు. తరువాత కూలీదండు రాత్రి బొమ్మలాపురం చేరుకున్నది. బొమ్మలాపురం పేదవారు అన్నంతో దండు మూడు తప్పెట్లతో పి ధ్వనులు చేస్తూ, 4 వ తేదీ కృష్ణంగారపు తోటలో వచ్చి చేరినట్లు తెలుపుతూ కూలీదండుకు తప్పెట్లతో కొమ్ము వాయిద్యాలతో వుత్సాహాన్నిచ్చారు.

కూలీదండులో వ్యవసాయ కార్మికులు, పేదరైతులు తదితరులు "కూలీదండు జిందాబాద్" పేరిట నినాదాలిచ్చారు. దండుకు వుత్సాహాన్నివ్వాలని. పులిదిండ్లు చేయాలని, కనువారవలసిన వెంటనే ప్రాంతించాలని. భోజనాలు తెలపాలని మిమ్ము ముక్తేశ్వరు వినాశాలిచ్చాను.

కేరళ ప్రభుత్వాన్ని కూలద్రోసే కుట్ర

కేరళ కాంగ్రెస్ నాయకులతో ప్రధాని, హోంమంత్రి మంతనాలు

హైదరాబాదు. జనవరి 9

కేరళలో మార్క్సిస్టు పార్టీ నాయకత్వం దళాలను నిర్మిస్తున్నట్లు సాకుతో రాష్ట్రంలో గందరగోళ పరిస్థితిని సృష్టించడానికి కేరళ కాంగ్రెసు నాయకులు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, హోం మంత్రి చవాన్‌లతో సంప్రదింపులు జరిపారు.

మార్క్సిస్టు పార్టీ నాయకుడు దళాల నిర్మాణంతో సహా మార్క్సిస్టు పార్టీ కార్యకలాపాలను నేరం ఒక కంటకనిపించకూనే ఉన్నదు కేరళ కాంగ్రెసు నాయకులు ప్రధాని హోంమంత్రి నేడక్కడ వాగ్దానం చేశారు.

ప్రధానితో, హోంమంత్రితో కేరళ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ టి.వి. థామస్ ఆయన ప్రధాన కార్యదర్శులు విడివిడిగా చర్చించారు.

మార్క్సిస్టుపార్టీ వలంటీరు దళ కార్యక్రమాలను ప్రతిపక్షంతరానికి ప్రకటించాలని ఎదురుచూస్తున్నట్లు శ్రీమతి ఇందిరాగాంధి, కేరళ కాంగ్రెసు నాయకులను కోరారు.

గురువారంనాడు ప్రధానితో ఉత్తరప్రదేశ్ నాయకుల చర్చలు

ఉత్తరప్రదేశ్ పరిస్థితిపై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు నాయకులు శ్రీ యుతులు సి. బి. గుప్తా, కమలాపతి త్రిపాఠి గురువారంనాడు చర్చించనున్నారు.

ఆ తరువాతనే ఉత్తరప్రదేశ్‌కు చెందిన 97 మంది ఎ. ఐ. సి. సి. సభ్యులతో ప్రధాని మరొక సమావేశం జరపనున్నారు.

శ్రీ చరణ్‌సింగ్ మంత్రివర్గం తనంతటదానే రాజీనామాచేసి స్థిరత్వం కల్పించాలని కాంగ్రెసు నాయకులు ఒక ఎత్తుగడ వేస్తున్నారు. రానున్న జనవరి సమావేశంలో 8.25 ఎకరాల భూ కమతాలలోపు వారందరికీ భూమిపన్ను రద్దుచేయాలని, కాంగ్రెస్ అనధికార తీర్మానాన్ని ప్రతిపాదించినట్లయితే యస్. యస్. పి. కమ్యూనిస్టు సభ్యులు అ తీర్మానానికి అనుకూలంగా ఓటు చేస్తారని కాంగ్రెసునాయకులు ఊహిస్తున్నారు. అలాంటి సమయంలో శ్రీ చరణ్‌సింగ్ మంత్రివర్గం రాజీనామా చేస్తుందని వారు భావిస్తున్నారు.

(యు. ఎన్. ఐ)

హైదరాబాదు, జనవరి 9

నేడిక్కడ యువ మహిళా కమిటీ ఒక టి కాంగ్రెసు అధ్యక్షురాలు యేర్పడింది.

ఆ కమిటీకి అధ్యక్షురాలుగా కేంద్ర సమాచార శాఖ ఉపమంత్రి శ్రీమతి నందినీ సతపతి, కార్యదర్శిగా రాజస్థాన్‌కు చెందిన తుంబూరి ఇందిర మాయాలాం వ్యవహరిస్తారు

నేడే పాక్‌కు టిటో రాక

న్యూఢిల్లీ. జనవరి 9

యుగోస్లావియా అధ్యక్షుడు టిటో రేపు పాకిస్తాన్ రావలసిందిగా రావలసింది రమ్మన్నారు. ఆయన దాదాపు వారం రోజులపాటు పాకిస్తాన్‌లో పర్యటిస్తారు.

ఈ సందర్భంగా పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్, యుగోస్లావియా అధ్యక్షుడు టిటో మధ్య జరిగే చర్చలలో ప్రపంచ పరిస్థితి, పాక్ - యుగోస్లావియాలమధ్య ఆర్థిక సంబంధాలు పటిష్టపరచే విధానాలు వారి పాకిస్తాన్ అసోసియేటెడ్ వార్తాసంస్థ తెలిపింది.

కాశ్మీర్ సమస్యను, భారతదేశం అయూబ్‌ను పరామర్శ కుంటుందని ఆరోపిస్తూ పాకిస్తాన్ చర్చలలో పెట్టవచ్చునని పాక్ వార్తా సంస్థ తెలిపాయి.

రేపు తాష్కెంట్ ప్రకటన ద్వితీయవార్షికోత్సవం. టిటో పర్యటనకూడ రేపటినుంచే పాకిస్తాన్‌లో ప్రారంభ మవుతుంది.

అనంతపుర్‌లో విద్యార్థులపై కాల్పులు

ఐదుగురికి గాయాలు: ఇద్దరి పరిస్థితి ఆందోళనకరం

వారణాసి, జనవరి 9

నేటి మధ్యాహ్నం అనంతపుర్‌లో ఇంగ్లీషు వ్యతిరేక ప్రదర్శనలు సాగించిన విద్యార్థులపై పోలీసులు కాల్పులు జరపగా వలితంగా 5 గురు విద్యార్థులు గాయపడ్డారు.

ఇద్దరి పరిస్థితి ఆందోళ కరంగానున్నదని వార్తలు తెలుపుతున్నాయి.

విద్యార్థులు రాళ్ళు విసరడం ప్రారంభించగానే లాఠీచార్జి జరిపాము అయినా విద్యార్థుల దర్శనను అరికట్టలేక పోయిన సమయంలో కాల్పులు జరపవలసి వచ్చినదని పోలీసుల కథనం

రాజీనామాకై డిమాండ్

యస్.యస్.పి. నాయకులు శ్రీ భదోరియాచే

న్యూఢిల్లీ. జనవరి 9

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చరణ్ సింగ్ రాజీనామా చేయాలని ఉత్తరప్రదేశ్ సంయుక్త సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ అజాయ్‌సింగ్ భదోరియా నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో డిమాండ్ చేశారు.

9 అంశాల కార్యక్రమాన్ని 3 మాసాలలోపూ అమలుజరపడానికి సంయుక్త విధాయక్‌దళ్ అధ్యక్షుడుగానే, జనరల్ అధ్యక్షుడుగానే వేరే నాయకత్వం క్రింద నూతన కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని తాను వాంఛిస్తున్నానని ఆయన అన్నారు.

నూతనకాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయని పక్షంలో శ్రీ చరణ్‌సింగ్ రాజీనామా చేయడమే మంచిగా మధ్యంతర ఎన్నికలు జరపాలని గవర్నర్‌కు సూచించాలని ఆయన తెలిపారు.

ప్రధా

హరియానాలో

35 వేలమందికి పైగా ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమ్మె :

కేంద్రంతోపాటు కరువుభత్యం యివ్వాలని డిమాండ్

చండీఘర్, జనవరి 10

కేంద్రంతో పాటు కరువు భత్యం యివ్వాలని డిమాండ్ చేస్తూ 30 వేల మందికిపైగా హరియానా ఉపాధ్యాయులు, 5 వేల మందికిపైగా సబార్డినేట్ ఉద్యోగులు నేడు ఒక రోజు సమ్మె ప్రారంభించారు.

గత మే ఒకటినుండి కేంద్రంతోపాటు కరువుభత్యం యివ్వాలనీ, కొఠారీకమిషన్ సిఫార్సులను అమలు పరచాలని, వేతనాల సంఘాన్ని యేర్పాటుచేయాలని డిమాండ్ చేస్తూ హరియానా ప్రభుత్వానికి చెందిన 5 వేలమంది సబార్డినేట్ ఉద్యోగులు నేడు ఒక రోజాసమ్మెజరిపారు. హరియానా రోడ్ వేస్‌కు చెందిన 750 బస్సులు ఈ రోజు ప్రయాణం చేయకపోవడంతో రాష్ట్రంలో రవాణా బంద్ అయ్యింది.

రాష్ట్ర వ్యాపితంగా సమ్మె జయప్రదం అయిందనీ హరియానా సబార్డినేట్ ఉద్యోగుల సమన్వయ కార్యాలయానికి వచ్చిన సమాచారం ద్వారా తెలుస్తున్నది.

మూడు, నాలుగు తరగతి ఉద్యోగులు మినహా గజెటెడ్ అధికారులు పనిచాలయ పనికి హాజరయ్యారు.

పంజాబ్ మాదిరిగా కొఠారి కమిషన్ సిఫార్సులను అమలు పరచాలని డిమాండ్ చేస్తూ 30000 మందికి పైగా ఉద్యోగులు సమ్మెలో చేరారు.

డాలర్ విలువ పడిపోయే ప్రమాదం

జాన్సన్ ఆందోళన

టాన్ఆన్టోనియో, టెక్సాస్, జనవరి 9

డాలరు విలువను ఇదే స్థాయిలో ఉండక తగ్గించినట్లయితే అమెరికాను దివాళా తీయించడమే గాక డాలరుపై ఆధారపడియున్న అన్ని దేశాలను కూడా దివాళా తీయించడమే అవుతుందని అమెరికా అధ్యక్షుడు జాన్సన్ నేటిరాత్రి అన్నారు.

ఆయన డాలరు విలువను ప్రభుత్వ నూతన ప్రణాళికలో ముడిపెట్టి, అమెరికా విదేశీ మారకంలో లోటును తగ్గించేందుకు అమెరికా వాణిజ్య వేత్తలు సహాయపడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అమెరికా ప్రభుత్వ ఆదాయాల అమ్మకాలను సాగించే వాణిజ్యవేత్తల సమావేశంలో ఆయన ప్రసంగాన్ని ఆర్థిక కార్యదర్శి హెన్రీఫౌలర్ చదివి వినిపించారు. ఆ ప్రసంగంలో జాన్సన్ పై విధంగా పేర్కొన్నారు.

అమెరికా విదేశీ చెల్లింపుల లోటును కొనసాగించడమూలంగా డాలరు విలువను విడువడం సాధ్యంగాదని అందుమూలంగా ప్రపంచ ద్రవ్య విధానం విలకడ దెబ్బ తీస్తుందనీ ఆయన పేర్కొన్నారు.

జనవరి 1నాటికి విదేశీమారకం చెల్లింపులో 350 కోట్లనుండి 400 కోట్ల డాలర్లవరకు లోటుఉన్నది, అమెరికాలో డాలరు విలువను అదేస్థాయిలో విలవటానికి ప్రపంచ మంతటా ఆ విలువను కాపాడటానికి జాతీయ పథకాన్ని ఏర్పరచానని జాన్సన్ చెప్పాడు అందుకై అమెరికా ధనం విదేశాలకుపోకుండా కంట్రోళ్ళు విధించాలని ఆయన అన్నాడు. అందుకై వచ్చే రెండు సంవత్సరాలలో అమెరికా పర్యటకుడు తమ ప్రయాణాలను పశ్చిమ దేశాలకు మాత్రమే పరిమితం చేసుకొనాలని జాన్సన్ అన్నాడు.

రాజకీయాలలో ఉపాధ్యాయులకు ప్రవేశావకాశం

బీహార్ మంత్రివర్గ నిర్ణయం

పాట్నా, జనవరి 9

ప్రయివేటు పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు రాజకీయాలలో పాల్గొనేందుకు వీలుగా బీహార్ విద్యా నిబంధనావళిని సవరించడానికి యార్లాగడ్డ యాక్టుకు సమానమైన రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

విద్యానిబంధన 357 (ఎ) 357 (బి) పెట్టడం క్రింద, ఉపాధ్యాయులపై అందు విధిస్తూ ఉపాధ్యాయులు రాజకీయాలలో పాల్గొనకూడదని, రాజకీయ ప్రచారం చేయకూడదని గతంలో తెలియచేయబడింది.

ఈ ఆంక్షల నన్నింటినీ తొలగించడం వలన ఉపాధ్యాయుల సంఘం కోరింది. ఇటీవలనే యీ విషయంమీద, ఉపాధ్యాయులు ముఖ్యమంత్రిని, విద్యామంత్రిని కలుసుకొన్నారు.

ఆస్ట్రేలియా నూతన ప్రధాని ప్రమాణ స్వీకారం

కాన్‌బెర్రా, జనవరి 10

ఆస్ట్రేలియా ప్రధానిగా సెనేటర్ జాన్ గ్రేగోరీ ఈ రోజు పదవీస్వీకారం చేశారు. ఆస్ట్రేలియా లిబరల్ పార్టీ నాయకుడుగా ఆయన నిన్న ఎన్నికయ్యారు.

బీహార్ ఐక్యసంఘటనకు

జార్ఖండ్ పార్టీ తోడ్పాటు ఉపసంహరణ

పాట్నా, జనవరి 9

బీహార్ ఐక్యసంఘటనకు తమ తోడ్పాటు ఉపసంహరించుకోవాలని శాసనసభలోని జార్ఖండ్ పార్టీ పక్షం చేసిన నిర్ణయాన్ని బీహార్ శాసనసభలోని ఆ పార్టీ నాయకుడు శ్రీ యస్. ఇ. హోరో నేడు ప్రకటించారు.

శాసనసభలో కోషిక్‌దళ్, కాంగ్రెస్‌పార్టీలకు తమ పార్టీ ఓటువేస్తుందని హోరో చెప్పారు.

జార్ఖండ్‌పార్టీ ప్రమోజనాలను నిర్లక్ష్యపరచిన ఐక్యసంఘటన కార్యక్రమాలవల్ల తమ పార్టీకున్న భ్రమలు తొలగాయని అన్నారు.

జనవరి 24 న గుజరాత్ పాత్రికేయుల సమ్మె

అహ్మదాబాద్, జనవరి 9

వేతనాల సంఘ సిఫారసులను యజమానులు అమలు జరపనందుకు నిరసనగా జనవరి 24 న ఒకరోజు సమ్మె జరుపుతామని గుజరాత్ పాత్రికేయులు నేడు యజమానులకు నోటీసులు ఇచ్చారు.

అఖిల భారత పాత్రికేయుల సమాఖ్య, ఇతర జాతీయ పాత్రికేయ సంఘాల సంయుక్తంగా ఇచ్చిన పిలుపునుపరించి ఈ సమ్మె జరుగుతుంది.

కాంబోడియాలో అమెరికా యుద్ధానికి సిహనౌక్ తిరస్కృతి

పారిస్, జనవరి 9

అమెరికా సైనికులు కాంబోడియా భూభాగంలో జొరబడి యుద్ధం చేయటానికి తాను అంగీకరించేదిలేదని కాంబోడియా అధ్యక్షుడు నరోదమ్ సిహనౌక్ నేడు పునరుద్ఘాటించారు.

ఇక్కడ ఒక రేడియో ప్రకటన చేస్తూ కాంబోడియాలో జనసందారంలేని అరణ్య ప్రాంతాలలో వైతం వీత్మిన్‌లపై యుద్ధం చేసేందుకు అమెరికా సైనికులు ప్రవేశించటానికి తాను అంగీకరించనని సిహనౌక్ అన్నారు.

అమెరికా, వీత్మిన్‌లు కాంబోడియా భూభాగంలో యుద్ధం చేయటానికి పూనుకునే ట్లయితే వారు యథేచ్ఛగా మా భూభాగం నుండి విడిచి పోవాల్సిందిగా నేను చెబుతాను. ముక్కోణ యుద్ధానికి నేను అంగీకరించను. అని సిహనౌక్ పేర్కొన్నారు.

27 మంది అమెరికా సైనికుల హతం

వీత్మిన్‌లచే

సాయిగాన్ (దక్షిణవియత్నాం), జనవరి 9

దక్షిణవియత్నాంలోని 5 రాష్ట్రాలచుట్టూ అమెరికా సైన్యానికి చెందిన వెయ్యిమంది నౌకాదళ సైనికులు పల్లెలోని వీత్మిన్‌లను నాశనం చేయడానికి నియమించబడ్డారు.

మొత్తం 70 గ్రామాల ప్రాంతాలలో స్థావరాలేర్పరచుకొన్న ఈ సైనికులకు వీత్మిన్‌లకు 62 సార్లు ఘర్షణ జరిగింది. ఆ సందర్భంగా 27 మంది అమెరికా సైనికులు మరణించగా 62 మంది గాయపడ్డారు.

క్రింటి సంవత్సరం 74 మంది నౌకా సైనికులు పల్లెలో వీత్మిన్‌లపై దాడిలో మరణించారు.

పల్లెలోని ఈ నౌకాసైనికుల స్థావరాలను నాశనం చేయటమే వీత్మిన్‌లు ధ్యేయంగా పెట్టుకొన్నారని అమెరికా సైనిక వర్గాలు నేడు తెలిపాయి.

రేషన్ బియ్యం ధర హెచ్చించవద్దు

కేరళ సమన్వయ కమిటీ ఆదేశం

తిరువనంతపురం, జనవరి 10

కేంద్ర ప్రభుత్వ సలహా మేరకు రేషను బియ్యం ధరలను ప్రస్తుతానికి పెంచవద్దని కేరళ ఐక్యసంఘటన సమన్వయ కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

జనవరి 1 వ తేదీ నుండి 15 రోజులపాటు ధరల హెచ్చింపును వాయిదా వేయాలని లాంఛనప్రాయంగా జరిగిన మంత్రివర్గ సమావేశం గత వారం నిర్ణయించింది.

రాష్ట్ర ఉద్యోగుల నల్లబ్యాడ్జీల ధారణ

కరువుభత్యం సమస్యపై ప్రభుత్వ నిర్ణయానికి నిరసన

హైదరాబాద్, జనవరి 9

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కరువుభత్యం, ఇతర అలవెన్సుల గురించి రాష్ట్రప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం జరిపినందుకు నిరసనగా, ఈ రోజు నగరంలోని ఉద్యోగులందరూ నల్లబ్యాడ్జీలు ధరించి కార్యాలయాలకు హాజరయ్యారు.

కేంద్రంతోపాటు కరువుభత్యాన్ని ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వోద్యోగులు కోరుతున్నారు అయితే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతోపాటు కరువుభత్యం ఇవ్వటానికి నిరాకరిస్తూ కొంత పెంచుతూ ఒక ప్రకటన చేయటం పాలకులు విడితమే.

సాయంత్రం ఒక పెద్ద బహిరంగ సభ జరిపి తమ కోర్కెలు ఆమోదించదేంత వరకూ ఆందోళనను కొనసాగించటానికి కృతనిశ్చయం వెలిబుచ్చారు.

తన్నటి సరియైన పరిస్థితులో తాము ఆందోళనకు పోవలసివచ్చిందనీ, రాష్ట్ర ప్రభుత్వం తమ ఆందోళన న్యాయ సమ్మతమైనదని గుర్తించకతప్పదనీ వారు ప్రకటించారు.

తమ కోర్కెల సాధనకు జనవరి 24 న ఒకరోజు లాంఛనప్రాయంగా సమ్మె జరపాలని రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు నిర్ణయించటం విశాలాంధ్ర పాఠకులకు విదితమే.

నగరంలో ఉరేగింపు జరపటానికి పోలీసులు నిరాకరించారు. పోలీస్ కమిషనర్ ఉత్తర్వును సవాలుచేస్తూ హైకోర్టులో పెట్టుకున్న పిటిషన్ నిరాకరించబడింది.

అమృతసర్ జిల్లాలో కాంగ్రెస్‌కు రాజీనామాలు

అమృతసర్, జనవరి 9

అమృతసర్ జిల్లాలో ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు శ్రీ నారాయణ్‌సింగ్ మహబత్ పూరీ నేడు కాంగ్రెస్‌కు రాజీనామాఇచ్చి నంత్ అకాలీదళ్‌లో చేరారు.

ఆయనతోబాటు అధిక సంఖ్యలో ఆయన సహచరులు కూడా కాంగ్రెస్‌ను వదలి పెట్టి అకాలీదళ్‌లో చేరారు.

వీత్మిన్ ఘనవిజయాలు (1961 – 1968)

హనోయ్, జనవరి 9

వీత్మిన్ సాయుధ బలాలు, దక్షిణ వియత్నాంప్రజలు 1961 తో ప్రారంభించి 1967 డిసెంబరు 13 నాటికి 15 లక్షల శత్రుసైన్యాని వధించారు. ఇందులో 3 లక్షల సైన్యం అమెరికాకు, దాని ఉపగ్రహ రాజ్యాలకు చెందినవి.

8,590 శత్రువిమానాలను ధ్వంసం చేయడమో, నేల కూల్చడమో చేశారు.

15,835 శత్రు సైనిక శకటాలను ధ్వంసం చేశారు.

శత్రువులకు చెందిన 463 మోటారు బోట్లను, లాంచీలను నాశనం చేశారు.

చిన్నవి, పెద్దవి మొత్తం 2704 శత్రు స్థావరాలమీద దాడులు చేశారు.

శత్రువుకు వినియోగపడుతున్న 1302 వంతెనలను కూల్చివేశారు.

1967 డిసెంబరుతో ముగిసిన రెండు సంవత్సరాలలో యీ దాడులు మరింత ఉధృతమయ్యాయి. దాదాపు విముక్తి సంపాదించిన సైన్యాలు. అమెరికన్ దూరాక్రమణ దారులలో ముఖాముఖి తలపడి, శత్రువుకు భారీనష్టాలు కలిగించారు.

ఈ రెండు సంవత్సరాల్లో వధించబడిన శత్రుసైనికుల సంఖ్య 8 లక్షలు. అందులో మూడు లక్షలమంది అమెరికా సైనికులు. ఉపగ్రహ రాజ్యాల కిరాయి మూకలు.

5330 శత్రువిమానాలను ధ్వంసంచేశారు.

11,800 సైనిక శకటాలను నష్టపరిచారు.

297 మోటారు బోట్లనూ, పడవలనూ ముంచివేశారు.

ఉత్తర వియత్నాంపై

ఉత్తర వియత్నాంపై అమెరికా దాడులు ప్రారంభించిన నాటినుండి 1968 జనవరి 5 వ తేదీ ఉదయంవరకు కూల్చివేయబడిన మొత్తం శత్రు విమానాల సంఖ్య 2702.

(న్యూఢిల్లీలోని వియత్నాం ప్రకాశ్యామ్య కమిటీ ప్రచురణ 'వియత్నాం' నుండి)

29 హెలికాప్టర్లు సర్వనాశనం

కాంబోడియాలోని అమెరికా వైమానిక స్థావరంమీద వీత్మిన్‌ల దాడి ఫలితం

సైగాన్, జనవరి 10

కాంబడియాలోని అమెరికన్ వైమానిక స్థావరంమీద వీత్మిన్‌లు దాడిచేసి 29 అమెరికన్ హెలికాప్టర్లను సర్వనాశనం చేశారని సైగాన్ సైనికశాఖ ప్రతినిధి నేడు పత్రికల వారికి తెలియజేశారు

వీత్మిన్‌లు కాంబడియాస్థావరంమీద 40 రౌండ్లు భారీ పిరంగులను పేల్చారని, 7 గురు అమెరికన్లను వధించారని సైగాన్ ప్రతినిధి చెప్పారు. మరో 25 మంది అమెరికన్లు తీవ్రంగా గాయపడ్డారు.

కొండలకు దిగువయైన కాంబడియా రాజధాని శివార్లలో ఈ స్థావరంవుంది. ఈ దాడి సందర్భంలో జరిగిన ఘర్షణలో 11 మంది వియత్‌కాంగ్ గెరిల్లాలు మరణించారని అన్నారు.

నూతన సంవత్సర ప్రారంభంనుండి వీత్మిన్‌ల దాడుల ఉధృతి పెరిగిందని. కాంబడియా స్థావరంమీద దాడిజరిగిన కొద్దినిముషాలలోనే సైగాన్‌కు 24 మైళ్ళ దూరంలో పశ్చిమోత్తరంగావున్న మరో అమెరికన్ బేలారియన్ కేంద్రంమీద రాకెట్ గ్రెనేడ్లు, పిరంగులతో గెరిల్లాలు దాడిచేసి 5 గురు అమెరికన్లను హతమార్చారనీ, 28 గురిని గాయపర్చారనీ ప్రకటన పేర్కొంది.

సైగాన్ పీఠభూమిలోని మరో అమెరికన్ విమానస్థావరంలోవున్న అమెరికన్ విమానాన్ని గెరిల్లాలు పేల్చివేశారు.

నిజలింగప్పతో అస్సాం కాంగ్రెసు నాయకుల భేటీ

అస్సాం పునర్వ్యవస్థీకరణపై చర్చ

లాల్‌బహదూర్‌నగర్ (హైదరాబాదు), జనవరి 10

అస్సాం పునర్వ్యవస్థీకరణను త్వరలో జరపటం అవసరమనీ ఆ సమస్యా పరిష్కారం అశోక మెహతా కమిటీ రిపోర్టు పరిధులలోనే సాధ్యమని నేడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్ నిజలింగప్పతో భేటీ చేసిన అస్సాంకాంగ్రెసు నాయకులు తెలిపారు.

అస్సాం ప్రస్తుత పరిస్థితి, విదేశీ శక్తుల కార్యకలాపాలను వారు కాంగ్రెసు అధ్యక్షుని దృష్టికి తీసుకువచ్చి సమస్యా పరిష్కారం ఎన్నెంతనే జరగాలని వారు నొక్కివక్కాణించారు.

'వసుధైక మత లక్ష్యం వైపు పురోగమించాలి'

అంతర్జాతీయ మత గోష్ఠిలో రాష్ట్రపతి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 10

మూఢమత విశ్వాసాలను, కర్మకాండను వదలిపెట్టి, వసుధైక మతం అనే లక్ష్యం వైపు పురోగమించాలని రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ నేడు ప్రపంచంలోని వివిధ మతాలకు విజ్ఞప్తి చేశారు.

ప్రపంచమతాల మధ్య శాంతి అనే అంశంపై జరిగిన ప్రథమ అంతర్జాతీయ గోష్ఠికి ప్రారంభోత్సవంచేస్తూ, రాష్ట్రపతి పై విజ్ఞప్తి చేశారు.

వర్తమానయుగంలో విజ్ఞాన శాస్త్రాలకు మతాలకు మధ్య ఏర్పడిన అంతరంగిక ఘర్షణల కారణంగా వసుధైక మత స్థాపన వైపు పురోగమించక తప్పదని అన్నారు.

ప్రజాస్వామ్య ప్రతికూల ధోరణి

(1 వ పేజీ తరువాయి)

సామ్యవాదులు. స్వతంత్రపార్టీ వాదులు చెప్పే మాటలకు తేడాలేదు.

కార్మికులు దేశ శక్తులేనని నాయకుల మాటల్లో పడిపోతున్నారని అంగళార్చారు దేశంలో అశాంతిని సృష్టించటం, సమాజాన్ని విచ్ఛిన్నంచేయటం ఈనాయకుల లక్ష్యమని ఆరోపించారు.

ఇటీవల కాలంలో తలెత్తిన కార్మిక వివాదాలు, వాటిలో 'దేశద్రోహ, శత్రువుల పాత్ర గురించి వెంటనే దర్యాప్తు చేయాలని పలుసార్లు యిచ్చారు.

అసంతృప్తి విజృంభిస్తూ హరించుకుపోతున్న స్థితిలో మరో గత్యంతరంలేక పోరాటాలకు తలపడుతున్న గ్రామీణ వర్గం, కార్మికులు, మధ్యతరగతి ఉద్యోగులమీద యిది యుద్ధ ప్రకటనగా భావించడంలో ఆశ్చర్యంలేదు.

పొరుగు దేశాలతో సత్సంబంధాలు అభివృద్ధి చేసుకుంటే మంచిదంటూ, అందుకు నిష్ఠత్వ ప్రతిపాదనలు ఏమీ చేయలేదు.

అంతర్జాతీయ పరిస్థితి గురించి చప్పలేని స్థితి

ఈ కాంగ్రెస్ మహాసభ ప్రత్యేక విశేషం ఏమంటే అంతర్జాతీయ పరిస్థితి గురించిన తీర్మానం ఏదీ తర్జనపరలేదు. వియత్నాం, పశ్చిమాసియా సమస్య వంటి అత్యవసర, తీవ్ర అంతర్జాతీయ సమస్యల ప్రస్తావన నిజలింగప్ప ప్రసంగంలో లేదు. అంతర్జాతీయ సమస్యలవల్ల కాంగ్రెస్ మహాసభ పాటించిన. ఈ మౌనం ఉద్దేశ్య పూర్వకమయినదే. అమెరికా మెహర్బానీ కోసంగాని. లేక అమెరికా సామ్రాజ్యవాదుల వత్తిడికిగాని లొంగి బహుశా కాంగ్రెస్ నాయకులు ఈ వైఖరి అవలంబించి వుంటారు.

అమెరికా సోవియట్ మహాయుద్ధ రెండూ కృతజ్ఞతకు అర్హమైనవనిగా పేర్కొనబడినాయి. మన జాతియ ఆర్థికాభివృద్ధికి ఏ దేశం యిచ్చే సాయం ఎలా ఉపయోగపడుతున్నదనే విషయంమీదనే సంబంధం.

పబ్లిక్, ప్రవేటు రంగాల గురించి రెండే రెండు మాటలున్నాయి, స్వాలంబన ప్రస్తావన వదలివేయబడింది.

ఇక ఆర్థిక విషయ భాగంలో "లక్ష్యాల విషయంలో కాంగ్రెస్‌లో అభిప్రాయ భేదాలున్నాయని అధ్యక్షులు చెప్పి అంతటితో ఊరు తున్నాడు.

నిర్మాణ పరిస్థితి

కాంగ్రెస్ నిర్మాణ పరిస్థితి గురించి, నిజలింగప్ప చెప్పిన మాటలు నవీన వాదులుగా చెలామణి అవుతున్న ఇందిరాగాంధీ, సుబ్రహ్మణ్యంల ఆలోచనను ప్రతిబింబించుతున్నవి.

నిజలింగప్ప ప్రసంగం రెండు అంశాలను స్పష్టం చేస్తున్నది. తాసుకాలను గద్దె దింపటం మొదటి అంశం. తర్వాత నిజలింగప్ప ప్రధాన మంత్రి గృహ పరిహారంలో చేరటం మరో అంశం.

కాంగ్రెస్‌కు మంచి నిర్మాణ సౌష్ఠవం, చురుగ్గా పనిచేయగల్గటం అవసరమని ఇందిరాగాంధి అభిప్రాయం. కాంగ్రెసేతర ప్రభుత్వాలను ఏకో విధంగా కూలద్రోసి, ప్రతిపక్ష నాయకుల్ని జైళ్ళకు తోసి, కాంగ్రెసు తిరిగి పెత్తనాన్ని సంపాయించగలదని ఆమె విశ్వాసం.

వ్యక్తికి లేని గొప్పతనాన్ని ఆపాదించి బాగా ప్రచారం చేయటం అన్నది ఆమె రికాసుంచి నేర్చుకున్న కొత్త విద్య.

స్వంత అభిప్రాయం

అధ్యక్ష ఉపన్యాసంలో నిజలింగప్ప స్వంత అభిప్రాయాన్ని తెలిపే అంశం అల్లా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలగురించి ఆయన చెప్పిన మాటలు. రాష్ట్రాలకు ఇతోధిక అధికారాలు, వనరులు యివ్వాలని ఆయన సలహా యిచ్చారు. రాష్ట్రప్రభుత్వాలు తమ వైఫల్యాలకు బాధ్యతను కేంద్రంమీదకు నెట్టకుండా వుండాలంటే ఇది జరగాలని చెప్పారు.

సాధ్యమయినంత త్వరలో తిరిగి ముఖ్యమంత్రి పదవిని పోవాలనే నూతన నాధ్యక్షుని వాంఛను యిది వ్యక్తం చేస్తున్నది.

"సామాన్యులపై దాడి. అవధులు లేని స్వార్థపరత్వం. ఏకోహంలో పాల్గొన్నవారం—" యిది కాంగ్రెస్ అధిష్ఠానవర్గాన్ని ఆవహించిన విశ్వ లక్షణాలని మరోసారి ఈ ప్రసంగం వ్యక్తంచేసింది.

కాంగ్రెసు తొలి యుద్ధచర్య

(1 వ పేజీ తరువాయి)

ప్రభుత్వ స్థానం ఉద్దేశానికి అలవాటు పడలని యస్. కె. పాటిల్ ఆశగాడి ముఖాన్ని చాంచిస్తున్నట్లు తెలుస్తోంది.

అందుకొరకు కాంగ్రెసు భాగస్వాములను ఎంచుకోవలసివుంది. కేంద్రంలో జనసంఘ, స్వతంత్రపార్టీలతోను, రాష్ట్రాలలో పార్టీ పిరాయింపుదార్లతోను మిశ్రమ ప్రభుత్వాలు స్థాపించడానికి కృషి చెయ్యాలనీ వారి ఉద్దేశం.

అటువంటి మిశ్రమప్రభుత్వాలుస్థాపిస్తే, ప్రధానమంత్రి అధికారం తగ్గుతుందనీ, ఆమె కొంతవరకు లొంగివుంటుందని వారు ఆశిస్తున్నారు. పైయ్యూహాల్ని గురించి అతుల్య ఘోష్‌తో పాటిల్ ముందుగానే తెలియజేసినట్లు, ఇందిరాగాంధీ. కామరాజ్‌లు పద్ధ ఏర్పరిచిన వ్యక్తిగత కమిటీలు ఆమె నిర్ణయించుకోడానికి ప్రయత్నిస్తున్నట్లుతెలుస్తోంది.

ప్రధాని సమ్మతి

మిశ్రమ ప్రభుత్వాల స్థాపనకు ప్రధాని ఇందిరాగాంధీ ఏమాత్రం వ్యతిరేకించలేదు. ఐక్యసంఘటన ప్రభుత్వం కూలద్రోసే పక్షంలో ప్రధాని అగత్యానా నిలబడింది. అమెకూడా తన వ్యక్తిగత అధికారాన్ని, ప్రయోజనాలను రక్షించుకోవాలే కృషి చేస్తుంది.

పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెసు భాగస్వామిగా వున్న మిశ్రమ ప్రభుత్వమే స్థిరత్వాన్ని కలుగచేస్తుందని. లేకపోతే మధ్యంతర ఎన్నికలు జరపకుండా తప్పించుకోడం అశాధ్యమనీ కాంగ్రెసులోనికొకరు ముఖాలు అంగీకారాలు వచ్చినట్లుతెలుస్తోంది

బెంగాల్ శాసనసభ సమావేశాన్ని గవర్నర్ చేత నిర్వాయిత చేయించిన తర్వాత, వెంటనే స్పీకర్‌ను తొలగించడానికి పూనుకోవలసిందిగా గవర్నర్‌కు ఆదేశం యిచ్చినట్లు తెలుస్తోంది.

స్పీకర్‌పై విశ్వాస రాహిత్య తీర్మానాన్ని తీసుకు రావడానికి మరో ప్రివిలేజ్ అధికారిని వారు చూసుకోవలసి వుంది.

విద్రోహ ఘోష్ ముఖ్యమంత్రి యింత క్రితమే వివిధ మంత్రిత్వ శాఖలను చేజిక్కించుకుని వున్న దృష్ట్యా, వారు తమ బలాన్ని విడిచిపెట్టడానికి యిష్టపడరనీ. అట్టి పరిస్థితిలో వివిధ శాఖలను సంపాదించుకోడం ఎలా అనీ. బెంగాల్ కాంగ్రెసు నాయకులు తర్జన భర్జనలు చేసుకుంటున్నట్లు అధికారవర్గాలద్వారా తెలుస్తోంది.

కాంగ్రెస్ శ్రేణివారుగా కొత్తగా చేపట్ట నిర్ణయాల పరిణామ, పశ్చిమబెంగాల్‌లో స్థిరత్వం ఏర్పడడానికి దోహదం, కాంగ్రెస్ వర్గాలలోనే తుమ్ములాటలు ప్రారంభమయే పరిస్థితి లేకపోలేదు.

కాంగ్రెసు కార్యవర్గ సభ్యుల ఎన్నిక

శ్రీ మాలవ్యా, యస్.యస్. మిశ్రాల ఓటమి

యల్. పి. నగర్, జనవరి 10

కాంగ్రెసు కొత్త కార్యవర్గానికి ఎన్నుకోబడిన సభ్యుల ఎన్నికలలో 518 మంది పోటీలో పాల్గొన్నారు. పదవులకు హోదాలైన మొత్తం సభ్యులు 550 మంది. గతంలో జరిగిన ఎన్నికలలో ఎ. ఐ. సి. సి. సభ్యులు 400 మందికి మించి ఎన్నడూ పాల్గొనలేదు. ప్రస్తుతం జరిగిన ఎన్నికలలో పోటీ తీవ్రంగా జరిగిన దృష్ట్యా అధికసంఖ్య సభ్యులు ఓటింగులో పాల్గొన్నారు.

మధ్యాహ్నం ఒంటిగంటకు ఓటింగు పూర్తయినట్లు ప్రధాన కార్యదర్శి మనియన్ ప్రకటించారు.

డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్, శ్రీమతి. గుప్తా, హితేంద్ర దేశాయి, శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా, శ్రీ వి. సి. నాయక్ గెలిచారు. శ్రీ కె. డి. మాలవ్యా, శ్రీ యస్. యస్. మిశ్రా ఓడిపోయారు.



శ్రీ రాజా వానిరెడ్డి బాలా చంద్రశేఖర వరప్రసాద్ బహద్దరు మన్నె సుల్తాన్, అమరావతి రాజాగారు ది 9—1—1968 న వారి దెబ్బది మూడవయేట మద రాసులో స్వర్గస్థులైరి. దహన సంస్కారములు మరుసటి రోజున శివగంగ (బందరు)లో జరుపబడినవి.

వీరు శ్రీమంతు రాజా ఏర్లగడ్డ శివరామ ప్రసాద్ బహద్దరు. దర్శనపల్లిరాజాగారి దానగారు. శ్రీమంతు రాజా ఏర్లగడ్డ రామకృష్ణ ప్రసాద్‌గారి మామగారు.

శ్రీ ఓ.యూ ఢిల్లీ పయనం

కలకత్తా, జనవరి 9

పాకిస్తాన్ అధికారులచే బహిష్కరింపబడ్డ ఖరక్ దౌత్యాధికారి శ్రీ పి. ఎన్. ఓ.యూ నేటి ఉదయం ఇక్కడనుండి ఢిల్లీకి బయల్దేరారు.

EDUCATIONAL

"Account Test : Andhra Pradesh for Executive Officers, Subordinate Officers Parts: I, II; P.W.D-Headmasters & Deputy Inspectors' Tests & Zilla Parishad Tests. Postal Tuition Offered : Questions / Answers & Summaries also available for above Tests.
For Free Prospectus Apply to
ACCOUNT TEST INSTITUTE,
MADRAS-8."

ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ

తేసు, మద్ది వగైరా కలప వేలమునోటీసు

ఈ క్రింద ఉదహరించిన కలప శ్రీ భద్రావతం నాస్తుతివిభాగ పారెస్టు ఆఫీసరు వారిచేగాని వారి అనుమతి పొందినవారిచేగాని భద్రావతం పారెస్టు అమ్మకము డిపోనందు ది 17—1—68 ఉదయం 11 గంటలకు తర్లపారెస్టు అమ్మకపు డిపోనందు ది 18—1—68 ఉదయం 11 గంటలకు బహిరంగముగా వేలము వేయబడును.

డిపో (1)	జాతి (2)	కఱ్ఱలు (3)	ఘనపు (4)
1. పారెస్టు అమ్మకపు కలప డిపో, భద్రావతం	చేసు	2726	= 222
	మామిడి	696	= 89
2. పారెస్టు అమ్మకపు కలప డిపో, తర్లపాడు	చేసు	170	= 21
	మామిడి	337	= 56
		3921	= 388

వేలము పూర్తయినందనలను భద్రావతం నాస్తుతివిభాగపు పారెస్టు ఆఫీసరు వారినుండి గాని భద్రావతం కలపడిపో రేంజి ఆఫీసరువారినుండిగాని తర్లరేంజి ఆఫీసరు వారినుండి గాని పొందవచ్చును.

(సం.) యస్. చంద్రపాల్
జిల్లా అటవీ కాంట్రాక్టరు, భద్రావతంనాస్తి డివిజన్,
భద్రావతం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు (ప్రాజెక్టు విభాగము)

శ్రీశైలము ప్రాజెక్టు సివిల్ వర్కులు

శ్రీశైలము ప్రాజెక్టు కాలనీ, కర్నూలు జిల్లా.

టెండరు నోటీసు

No. 6/67-68

ఈ దిగువ సూచించిన పనులకు సీలువేసిన టెండర్లు K-2 ఫారములో శ్రీశైలము ప్రాజెక్టు, సివిల్ వర్కులు సూపరింటెండింగ్ ఇంజనీరు వారి, శ్రీశైలము ప్రాజెక్టు కాలనీలో వారి కార్యాలయమునందు 12—2—68 సాయంత్రము 4 గంటల వరకు తీసికొనబడును.

వ.నెం.	పని పేరు	ధరావత్తు రూ.	కాంట్రాక్టు కాల పరిమితి
	పని పేరు: శ్రీశైలము డాము బ్లాకులు 8, 9, మరియు 10 లో యీ క్రింద సూచించిన భాగములలోని కట్టడము.		
1.	విభాగము. ఎ: (డాము హీలు నుండి డాము యాక్సిస్ దిగువ 65 అడుగులవరకు) నందు EL. 431 నుండి E.L. 480 వరకు	7,175/-	18 మాసములు
ii.	విభాగము బి: (డాము యాక్సిస్ దిగువ 65 అడుగుల నుండి 203 అడుగుల దిగువ వరకు) నందు EL. 450 నుండి EL. 480 వరకు	4,325/-	ఒక మాసము
iii.	విభాగము సి: (డాము యాక్సిస్ దిగువ 203 అడుగుల నుండి డాము తుది వరకు) నందు EL. 470 నుండి EL. 480 వరకు	1,425/-	ఒక మాసము

2. టెండరు పారములు ఖరీదు రు 20.00 (ఇరువది రూపాయల అరవై పైసలు).
3. టెండరు పారములకు దరఖాస్తులు సూపరింటెండింగ్ ఇంజనీరు, సివిల్ వర్కులు వారి వర్సస్ అసిస్టెంటువారికి (శ్రీశైలము ప్రాజెక్టు కాలనీ పోస్టు, కర్నూలు జిల్లా) సంపూర్ణపరచబడును. టెండరు పారములు ఖరీదు శ్రీశైలము ప్రాజెక్టులోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిలో Pay and Accounts Officer, శ్రీశైలము ప్రాజెక్టువారి ఖాతాకు లేక మ్యూనిసిపాలిటీ సబ్‌ట్రెజరీలో ఉదాసు P. W. I. Remittances ఖాతాకుగాని చెల్లించి, సదరు డ్రాఫ్టుగాని లేక చలానాగాని దరఖాస్తులో జతపరచవలయును.
4. టెండరు పారములకు దరఖాస్తులు 29—1—68 తేదీరోగా సంపుకొనవలయును.
5. టెండరు పారములు ఆఫీసు పనిచేయు కాలములో 1—2—68 తేదీ తర్వాత ఆఫీసువారు దొరకును. పోస్టుద్వారా పంపబడవు.
6. టెండరు పారము ఖ

పశువుల వేలం నోటీసు

21.1.1968 ఆదివారం ఉదయం 11గం॥ లకు గవర్నమెంటు డైరీఫారం, విశాఖపట్నం - 10 ఆవరణలో

ఈ క్రింది సదస్సారించిన పశువులు బహిరంగ వేలములో అమ్మబడును.

1. ముర్రా జాతికిచెందిన 5 గేదెలు 6 దున్నలు.

2. ఒంగోలు జాతికిచెందిన 3 ఆవులు, 1 కోడెదూడ.

3. 1 సింధీ ఆవు, 2 కోడెదూడలు.

4. మిశ్రమజాతికి చెందిన 4 కైరీ పుంగనూరు సంకరజాతి ఆవులు, 1 పెయ్యదూడ

వేలములో పాల్గొనువారు రు. 100 లు ధరావత్తు ముందుగా చెల్లించవలయును. వేలములో గెలుపొందనివారికి ధరావత్తు వేలము ముగిసిన వెంటనే వాపసు చేయబడును. గెలుపొందినవారు పశువుల విలువ వేల్పుటాక్సుతోసహా పూర్తిగా చెల్లించి వెంటనే పొరమునుండి తీసుకొని పోవలెను అట్లుకానియెడల ధరావత్తు ప్రభుత్వ వశము చేయబడును.

పూర్తి వివరములు డైరీఫారం సూపరింటెండెంటు ఆఫీసునుండి పొందవచ్చును.

ఇట్లు,

వి. నారాయణరావు

సూపరింటెండెంటు,

గవర్నమెంటు డైరీఫారం, విశాఖపట్నం-10.

రాజమండ్రిలో 13 వ జాతీయ బాడ్మింటన్ పోటీలు ప్రారంభం

పురుషుల, బాలుర పోటీలలో ఆంధ్ర గెలుపు

(విశాలాంధ్ర విలేకరి)

రాజమండ్రి, జనవరి 9

13 వ జాతీయ బాల్ బాడ్మింటన్ పోటీలు నేడిక్కడ ప్రారంభమయ్యాయి. ఆంధ్రా బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ తరపున రాజమండ్రి బాడ్మింటన్ క్లబ్బు ఈ పోటీలను నిర్వహిస్తున్నది.

పోటీలను శ్రీ వి. రామలింగేశ్వరన్ ప్రారంభించారు. వివిధ రాష్ట్రాలనుండి వచ్చిన ఆటగాళ్లు మార్చ్‌ఫాస్ట్ జరిపారు.

ప్రారంభోత్సవ సభకు ముందు జరిగిన కార్యదర్శి శ్రీ టి. హెచ్. రంగారావు అధ్యక్షత వహించారు.

జాతీయ బాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ మహమ్మద్ షా, ప్రసంగించగా మొదటి మ్యాచ్ గారంభ మైనది.

ఆంధ్రా అసోసియేషన్ కార్యదర్శి శ్రీ వి. రామమోహనరావు వందన సమర్పణ చేశారు.

ఈరోజు జరిగిన పోటీల వివరాలు. పురుషులు: ఆంధ్రా జట్టు (సమైక్య ఆంధ్రజట్టు) 29.6, 29.13 తో పాండిచ్చేరిపై గెలుపు: కేరళ 21-7 21.20తో మధ్యప్రదేశ్ పై గెలుపు. మైసూర్ 21-9, 21-7 తో బొంబాయిపై గెలుపు

వెస్టుబెంగాల్ 20.29, 29.22 21-26తో ఢిల్లీపై గెలుపు. రైల్వేజట్టు 29.6, 29.11తో ఒరిస్సాపై గెలుపు. ఒ.డా.సు 21.14, 27.15తో మహారాష్ట్ర)పై గెలుపు.

బాలుర పోటీలు: ఆంధ్ర (సమైక్య ఆంధ్రయన్లు) 29.17, 29.11 తో మైసూర్ పై గెలుపు. కేరళ 29.20, 29.21 తో ఒరిస్సాపై గెలుపు.

డ్యూరాండ్ ఫుట్‌బాల్ పోటీలలో తూర్పు బెంగాల్, బి. ఎన్. ఆర్ జట్టు ఫైనల్స్ చేరిక

న్యూఢిల్లీ, జనవరి 9

ఇక్కడ జరుగుతున్న డ్యూరాండ్ కప్పు ఫుట్‌బాల్ పోటీలో నేడు ఆంధ్ర పోలీస్ జట్టును 1.0 గోలులతో ఓడించి తూర్పు బెంగాల్ జట్టు ఫైనల్సు చేరుకుంది.

నేడు జరిగిన మరొక పోటీలో బి. ఎన్. ఆర్ (కలకత్తా) జట్టు 3.2 గోలులతో రీజర్వు క్లబ్బు. జలంధర్‌ను ఓడించి ఫైనల్సు చేరుకుంది.

ఫైనల్సు పోటీ గురువారంనాడు జరుగుతుంది.

మహిళల హాకీలో జపాన్, ఉగాండా జట్లు గెలుపు

న్యూఢిల్లీ, జనవరి 9

ఇక్కడ జరుగుతున్న మొదటి ఆసియా మహిళా హాకీ చాంపియన్‌షిప్పులో నేడు ఉగాండా జట్టు 2.0 గోలులతో భారత (తెలుపులు) జట్టును ఓడించింది.

మరొకపోటీలో జపాన్ జట్టు కొత్త జట్టును 1.1 గోలులతో ఓడించి తన ప్రథమ విజయాన్ని సాధించింది.

52 పరుగులకే 4 భారత్ వికెట్లు పతనం

సిడ్నీ, జనవరి 10

భారత్, న్యూసౌత్‌వేల్సు క్రికెట్ జట్ల మధ్య ఇక్కడ జరుగుతున్న పోటీలో నేడు ఆరవ రోజున భారత్‌జట్టు గెలవాలంటే 215 పరుగులు చేయాల్సి వుండగా టీమిండియా మ్యాచ్‌కి రెండవ ఇన్నింగ్స్‌లో 52 పరుగులకే 4 వికెట్లు కోల్పోయింది.

న్యూసౌత్ వేల్సుజట్టు తమ రెండవ ఇన్నింగ్స్‌తో 3 వికెట్ల నష్టానికి 149 పరుగులు చేసి డిక్లేర్ చేసింది.

ఈ ఉదయం భారత జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో 223 పరుగులకు ఆలౌట్ అయ్యింది.

ట్రినిడాడ్ పోటీలో ట్రినిడాడ్ జట్టుచే 3 వికెట్లకు 194 పరుగులు

పోర్ట్‌ఆఫ్ స్పెయిన్, జనవరి 9

ఇంగ్లండు జట్టుకు ట్రినిడాడ్ జట్టుకు నేడిక్కడ ప్రారంభమైన క్రికెట్ పోటీలో ట్రినిడాడ్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో ఈరోజు ఆట ఆఖరుకు 3 వికెట్ల నష్టానికి 194 పరుగులు చేసింది.

ఏలూరులో ప్రసాద్ స్మారక క్రికెట్ పోటీలు ప్రారంభం

ఏలూరు, జనవరి 9

బి. ఎస్. వి. ప్రసాద్ స్మారక క్రికెట్ పోటీలు నేడిక్కడ ప్రారంభమయ్యాయి.

కలగాల గ్రౌండులో జరిగిన పోటీలో గుంటూరు ఆంధ్రా బాంక్ క్రికెట్ జట్టు, గుడివాడ క్రికెట్ క్లబ్బును 8 వికెట్లతో ఓడించింది.

గుడివాడ క్రికెట్ క్లబ్బు 77 (అయతామారావు 23 వరదరాజు 24, మజీద్‌ఖాన్ 20 పరుగులు 6 వెట్లు) ఆంధ్రా బాంక్ జట్టు 2 వికెట్లకు 81 పరుగులు (ఏమాజద్దీన్ 30 అవుటవలేదు. మూడో వికెట్టు 24 అవుటవలేదు.)

పోలీస్ పెరేడ్ గ్రౌండ్సులో జరిగిన మరొక పోటీలో గుంటూరు ప్రసాద్ మెమోరియల్ క్లబ్బు, ఏలూరు XI జట్టును 205 పరుగులతో నోడించింది. గుంటూరు జట్టు 236 పరుగులు చెయ్యగా, ఏలూరు జట్టు 31 పరుగులను మాత్రమే చెయ్యగలిగింది.

విజయవాడ - శ్రీదుర్గాకళామందిరంలో జనవరి 11, 12, 13, 14, 15 తేదీలలో అర్ధరాత్రి 1.30 గం. ల ఆటలు కలవు. 13, 14, 15 తేదీలలో ఉదయం 9½ గం. ల ఆటలు కలవు.

విశాలాంధ్ర విలేకరి సమితి తరపున ఎడిటర్, ప్రింటర్, పబ్లిషర్ కొట్టగడ్డి రాజగోపాలరావు, పత్రిక పంపిణీదారులు ఏటుకూరు బలరామమూర్తి, ముద్రణ: స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్, విజయవాడ-4.